


RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక

అవినీతి అంతం – మా పంతం




కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 293 బుధవారం, నవంబర్ 11 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

# ఏఈఓల ఇంక్రిమెంట్లకు గ్రహణం.


■ ఏళ్ల తరబడి ఫైళ్లకు మోక్షమెప్పుడు?

■ ఆరేళ్లు, పన్నెండేళ్ల స్పెషల్ ఇంక్రిమెంట్ల కోసం ఎదురుచూపులు..

■ అధికారుల జాప్యంపై సిబ్బంది అసహనం!

(హైదరాబాద్ జోర్దర్ అగ్రికల్చర్ ప్రతినిధి)

వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ల (ఏఈఓలు) స్పెషల్ ఇంక్రిమెంట్ల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరేళ్లు, పన్నెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఏఈఓలకు మంజూరు కావాల్సిన స్పెషల్ ఇంక్రిమెంట్లు సకాలంలో అందకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.




**జిల్లా నుంచి కమిషనర్ కార్యాలయానికి ఫైళ్లు..**

నిబంధనల ప్రకారం ఆరేళ్లు, పన్నెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న అర్హులైన ఏఈఓల స్పెషల్ ఇంక్రిమెంట్లకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుంచి కమిషనర్ కార్యాలయానికి పంపిస్తారు. అక్కడ ఉద్యోగుల సర్వీసు వివరాలు, సంబంధిత పత్రాలను పరిశీలించి, అవసరమైన సవరణలు పూర్తిచేసిన అనంతరం తిరిగి జిల్లాకు పంపించాల్సి ఉంటుంది.అయితే ఈ ప్రక్రియ సకాలంలో పూర్తికాకపోవడంతో ఏఈఓల ఇంక్రిమెంట్ ఫైళ్లు నెలల తరబడి, కొన్ని సందర్భాల్లో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని సిబ్బంది వాపోతున్నారు.

**జేడీఏ అడ్మిన్‌లోనూ కదలని ఫైళ్లు!**

మరోవైపు జేడీఏ అడ్మిన్ విభాగంలోనూ ఉద్యోగులకు సంబంధించిన ఫైళ్ల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫైళ్ల పురోగతిపై స్పష్టత లేకపోవడంతో తమకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు ఎప్పుడు అందుతాయో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకునే నాథుడే లేడా?**

ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తూ సర్వీసు అర్హత సాధించిన ఉద్యో గులకు రావాల్సిన ప్రయోజనాల కోసం ఇంతకాలం ఎదురు చూడాల్సి రావడం ఏమిటని ఏఈఓలు ప్రశ్నిస్తున్నారు. సంబం ధిత అధికారులు చొరవ తీసుకుని పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడు తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి కమిషనర్ కార్యాలయం, జేడీఏ అడ్మిన్ విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న ఏఈఓల స్పెషల్ ఇంక్రిమెంట్ ఫైళ్లను సమీక్షించి, అర్హులైన ఉద్యోగులకు ఆరేళ్లు, పన్నెండేళ్ల స్పెషల్ ఇంక్రిమెంట్లను త్వరితగతిన మంజూరు చేయాలని సిబ్బంది కోరుతున్నారు.

# సెలవులో ఉద్యోగి.. కొనసాగిన జీతం చెల్లింపులు?

■ బోయినపల్లి మండలంలో ఒక విద్యా కాంప్లెక్స్‌లో అక్రమాలు!

■ జీతాల కుంభకోణం.. దావత్తులో ఉపాధ్యాయులు అనే ఆరోపణలు!

(సిరిసిల్ల జోర్దార్ ప్రతినిధి)

: బోయినపల్లి మండలంలోని ఓ విద్యా కాంప్లెక్స్‌లో భారీ స్థాయి లో జీతాల కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నా యి. కాంప్లెక్స్‌లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ షఫియొద్దీన్ గత ఏడాది జూన్‌లో ప్రమాదానికి గురై కాలు విరగడంతో దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. అయితే ఆయన విధులకు హాజరు కాకపోయినప్పటికీ, ఆయన పేరుతో జీతాల బిల్లులు రూపొందించి చెల్లింపులు జరిగినట్లు ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.పాఠశాలలో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులతో సంతకాలు చేయించి జీతం బిల్లులు నిర్వహిం చారని, ఆ మొత్తాల్లో కొంత భాగం ఉపాధ్యాయుల దావత్తుకు వినియోగించబడుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం గత ఏడాది జూన్ నెల నుంచి కొనసాగుతోందని సమాచారం.




**డిజిటల్ విద్యకు బ్రేక్.. ఏడాదిగా నిరుపయోగంగా డిజిటల్ బోర్డులు..**

**విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అసంతృప్తి**

మరోవైపు సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులు ఏడాదికి పైగా పనిచేయకపోయినా మరమ్మతులు చేపట్టలేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు అందాల్సిన డిజిటల్ విద్య దూరమైందని వారు వాపోతున్నారు.జీతాల చెల్లింపుల వ్యవహారం, డిజిటల్ విద్యా సదుపాయాల నిర్లక్ష్యంపై ఉన్న ఆరోపణలను సంబంధిత అధికారులు సమగ్రంగా విచారించి వాస్తవాలను వెలికితీయాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. కొసమెరుపు ఏమిటంటే సదరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖలో ఒక ఉన్నత అధికారిగా కూడా కొనసాగుతున్నారని తెలిపారు.

# ఏ హోదాకు వెళ్లినా మీ గతాన్ని మర్చిపోవద్దు

● శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీల ముఖాముఖి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.

● ఏ హోదాకు వెళ్లినా గతాన్ని మర్చిపోవద్దని సూచించారు.

హైదరాబాద్, నవంబరు 10:

గతంలో గ్రూప్-1 నియామకాల ప్రక్రియ చాలా ఆలస్యంగా జరిగేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాటి ప్రభుత్వ నిర్ణయాలు, నిర్లక్ష్యం చాలా మందికి తీరని నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతలు చేపట్టాక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, నియామక ప్రక్రియ చేపట్టినట్లు గుర్తు చేశారు. గతంలో రాజకీయ పునరావాస కేంద్రంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉండేదని విమర్శించారు. అవగాహన లేనివారిని బోర్డులో నియమించి గత ప్రభుత్వం తప్పు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ హోదాకు వెళ్లినా మీ గతాన్ని మరిచిపోవద్దని



నూతన డీఎస్పీలను ఉద్దేశించి సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, భద్రత సలహాదారు శివధర్ రెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మనం వచ్చిన నేపథ్యం మరిచిపోతే మన హోదాకు న్యాయం చేయలేమని సీఎం అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును రాబోయే 30 ఏళ్లు ఎలా నడిపించాలో నూతన డీఎస్పీల చేతుల్లోనే ఉందన్నారు. అధికారుల నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారతాయని వ్యాఖ్యానించారు. పది మంది డీఎస్పీలు అరాచకంగా వ్యవహరించినా రాష్ట్రంలో సరైన పరిపాలన లేదనే ఆరోపణలు వస్తాయన్నారు. శాంతిభద్రతలు క్షీణించి అవినీతి పెరిగిందనే ఆరోపణలు కూడా రావొచ్చన్నారు. పోలీసులు సరిగా విధులు నిర్వర్తిస్తే ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుందన్నారు.సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడితే ఉద్యోగాలుకొంతమంది పనిగట్టుకొని తెలంగాణలో గ్రూప్?-1 నియామకాల పట్ల ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. నియామకాల విషయంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఆరోపణలు రాజకీయంగా తమకేం కొత్త కాదని, తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రూప్?-1 నియామకాల వివాదంపై సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడితే ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు.

## కరవు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాలను
# రీషెడ్యూలింగ్ చేయాలి

● రబీ సీజన్‌కు తక్షణమే పంట రుణాలను మంజూరు చేయాలి..

● సకాలంలో రుణాలు ఇవ్వాలి..



హైదరాబాద్, నవంబరు 10:

రైతులను ఆదుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారు లకు దిశానిర్దేశం చేశారు. కరవు ప్రభావిత ప్రాం తాల్లో పంట రుణాలను రీషెడ్యూలింగ్ చేయాలని ఆజ్ఞాపించారు. (మంగళవారం) హైదరాబాద్‌లో ప్రత్యేక రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజ రయ్యారు. ఖరీఫ్--2026 కరవు పరిస్థితులపై ప్రత్యేకంగా చర్చించారు. కరవు ప్రభావిత రైతులకు ఉపశమన చర్యలపై బ్యాంకర్లతో సమీక్షించారు. రైతులకు రుణాలు, ఆర్థిక సహకారంపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 2026 త్రైమాసికానికి 51వ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ, బ్యాంకింగ్ రంగాలకు సంబంధించి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారం రుణాల రీస్ట్రక్చరింగ్ చేపట్టాలని సూచించారు. రబీ సీజన్‌కు తక్షణమే పంట రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. రబీ పంట రుణాల పంపిణీ లక్ష్యం రూ.38,268 కోట్లుగా అంచనా వేశామని అన్నారు. రైతులు బ్యాంకుల చుట్టూ తిరగకుండా బ్యాంకర్లే ముందుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో 10 నుంచి 15 లక్షల బోర్లలో నీరు అడుగంటిందని చెప్పుకొచ్చారు. గత ఏడాదితో పోలిస్తే రెట్టింపైన భూగర్భ జలాలు పతనమయ్యాయని వివరించారు. డ్రిప్, స్ప్రింక్లర్ సాగుకు వివిధ రుణాలు ఇవ్వాలని సూచించారు.పప్పు, నూనెగింజలు, ఉద్యాన పంటలకు ఆర్థిక చేయూత ఇస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు బ్యాంకులు రుణాలు అందించాలని సూచించారు. పాడి, పౌల్ట్రీ, పశుపోషణ రంగాలకు రుణాలు పెంచాలని అన్నారు. ఎఫ్‌పీఓలు, మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు ఇవ్వాలని నిర్దేశించారు. అన్నదాతల సంక్షే మం ప్రభుత్వంతో పాటు బ్యాంకుల ఉమ్మడి బాధ్యత అని చెప్పుకొచ్చారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో చేసుకుంటూ రైతులకు అండగా నిలవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## ఓబీసీలకు రాజకీయ ప్రాతినిధ్యంపై
# రాహుల్‌తో చర్చించా



ఢిల్లీ, నవంబర్ 10:

దేశవ్యాప్తంగా, తెలంగాణలో ఓబీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో చర్చించినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈరోజు రాహుల్‌తో సమావేశమైన పీసీసీ చీఫ్.. భారత్ సమ్మి ట్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ... వెనుకబడిన తరగతులకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం కల్పిం చాల్సిన అవసరాన్ని రాహుల్‌కు వివరించినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంస్థాగత కార్యక్రమాలను వివరించానన్నారు.బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమా లపై చర్చ జరిగిందని టీపీసీసీ చీఫ్ వెల్లడిం చారు. నవంబర్ 13, 14 తేదీల్లో హైదరా బాద్‌లో జరిగే భారత్ సమ్మిట్‌కు రాహుల్ వస్తున్నట్లు మహేశ్ కుమార్ తెలిపారు. భారత్ సమ్మిట్‌తో పాటు గిగ్ వర్కర్ల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక చట్టం తీసుకొచ్చిన నేపథ్యంలో వారితో సమావేశం నిర్వహించాలని రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గిగ్ వర్కర్లను ఉద్దేశించి ఏఐసీసీ అగ్రనేత ప్రసంగించే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిర్వహించనున్న సభపై రాహుల్ గాంధీతో చర్చించినట్లు పీసీసీ చీఫ్ చెప్పారు. తెలంగాణలో మెగా బీసీ ర్యాలీ నిర్వహణకు ఆహ్వానించానని తెలిపారు. మంత్రులు, ఎంపీల మధ్య విభేదాలు, ఢిల్లీలో జరిగిన పరిణామాలపై ఏఐసీసీ అగ్రనేతతో సమావేశంలో చర్చ జరగలేదన్నారు. ఈ అంశాలను పార్టీ ఇన్‌ఛార్జ్, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చూసుకుంటారని వెల్లడించారు. నవంబర్ చివరినాటికి తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తవుతుందని స్పష్టం చేశారు.సోనియా గాంధీ జీవిత విశేషాలతో వెలువడిన పుస్తకాన్ని మహేశ్ కుమార్ గౌడ్ స్వాగతించారు. సోనియా గాంధీ, రాజీవ్ గాంధీ అనుబంధం, భారతీయ సంప్రదాయాలను స్వీకరించిన అంశాలను పుస్తకంలో ప్రస్తావించారన్నారు. సోనియాగాంధీ ఆత్మ కథ పుస్తకంపై తెలంగాణలో కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్ ఎన్నికలకు విస్తృత ఏర్పాట్లు

**ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో, చింతూరు:**ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్, అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు పరోక్ష ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ చేసింది. నవంబర్ 14వ తేదీలోగా ప్రత్యేక సమావేశానికి సంబంధించిన నోటీసులను సభ్యులకు అందజేయాలని ఆదేశించింది.ఎన్నికల రోజున ఉదయం 10 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, మధ్యాహ్నం 1 గంట వరకు ఉపసంహరణకు గడువు ఉంటుంది. మధ్యాహ్నం 1 గంటకు కో-ఆప్టెడ్ సభ్యుల ఎన్నిక, 3 గంటలకు అధ్యక్ష, ఉపాధ్యక్ష, చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు నిర్వహిస్తారు. చేతులెత్తే పద్ధతిలో ఓటింగ్ జరగనుండగా,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల విప్‌కు అనుగుణంగా సభ్యులు ఓటు వేయాలి. విప్‌ను ధిక్కరిస్తే సభ్యత్వం రద్దయ్యే అవకాశం ఉంది. కో-ఆప్టెడ్ సభ్యుల ఎన్నికకు ఈ నిబంధన వర్తించదు.

కోరం లేకపోవడం లేదా ఇతర కారణాలతో ఎన్నిక వాయిదా పడితే మరుసటి రోజు సెలవు దినమైనప్పటికీ మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తారు. సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించినప్పటికీ వారికి ఓటు హక్కు ఉండదు. ఎన్నికల కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం భద్రత కల్పించడంతో పాటు, పారదర్శకత కోసం వీడియో చిత్రీకరణ, సీసీ కెమెరాలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రత్యక్ష ప్రసారాలకు అనుమతి కల్పించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

# కాకతీయ యూనివర్సిటీ హాస్టళ్లలో అవినీతి ఆరోపణల కలకలం!

● డైరెక్టర్లను తక్షణమే తొలగించాలి -- ఏబీవీపీ అల్టిమేటం

**జోర్దార్ వరంగల్ ప్రతినిధి:** కాకతీయ యూనివర్సిటీలో హాస్టళ్ల నిర్వహణ అధికారుల చేతుల్లో ఉందా? లేక కొందరి ఇష్టారాజ్యంగా మారిందా? అన్న ప్రశ్నలు విద్యార్థుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం, మెస్ నిర్వహణలో అక్రమాల ఆరోపణలు, కొనుగోళ్లలో భారీ ధరల వ్యత్యాసాలపై ఏబీవీపీ యుద్ధభేరి మోగించింది. పద్మాక్షి హాస్టల్ కేర్‌టేకర్ ప్రభాకర్‌తో పాటు ఇద్దరు హాస్టల్ డైరెక్టర్లను వెంటనే తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. గతంలోనూ ఆరోపణలు ఎదుర్కొన్న కేర్‌టేకర్‌కు తిరిగి బాలికల హాస్టల్ బాధ్యతలు ఎలా అప్పగించారని నిలదీశారు. హాస్టల్‌కు సంబంధించిన సరుకులను ప్రైవేట్ హాస్టల్‌కు తరలిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.



విద్యార్థుల సమస్యలపై స్పందించని డైరెక్టర్లు, ఆరోపణలు ఎదుర్కొంటున్న కేర్‌టేకర్‌కు అండగా నిలుస్తున్నది ఎవరు? వారిపై చర్యలు తీసుకోవడానికి అడ్డంకి ఏమిటి? అని నిలదీస్తున్నారు. మరోవైపు బయట మార్కెట్‌లో కిలో దోశ పిండి సుమారు రూ.30కి లభిస్తుండగా హాస్టల్‌లో రూ.60 చొప్పున బిల్లులు ఎలా చెల్లిస్తున్నారని రిజిస్ట్రార్‌ను ప్రశ్నించారు. బియ్యం సరఫరా, కిరాణా సరుకుల కొనుగోళ్లు, సరఫరాదారుల వివరాలు, బిల్లులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ పేద విద్యార్థుల హాస్టళ్లను కొందరి స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మారనివ్వబోమని స్పష్టం చేశారు. తినే విద్యార్థులకే మెస్ బిల్లులు విధించాలని, ప్రతి విద్యార్థికి ఇన్సూరెన్స్ కల్పించాలని, బాలికల హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరారు. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించి, ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ముఖ్యమంత్రి, గవర్నర్ పర్యటనలను అడ్డుకుని యూనివర్సిటీ స్థాయిలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబాల కిరణ్, మేకల జ్ఞానేశ్వర్, సాయి కుమార్, సారిక, మధు, నందు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తి

● పాయల్ శంకర్

**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ఆదిలాబాద్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను 3 నెలల లోపు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం 100% కేంద్రం నుంచి పూర్తిగా నిధులు తీసుకొచ్చి రైల్వే శాఖకు అందజేసినట్లు స్పష్టం చేశారు. పట్టణంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుందని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు.



# రైతులను ఆదుకోవాలని సీపీఐ ధర్నా




**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ఆదిలాబాద్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి సహాయక చర్యలు వేగవంతం చేయకపోవడం విచారకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు శంకర్ ఆరోపించారు. కరువు సహాయ చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.

వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లోని రైతాంగానికి తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ

**భీమదేవరపల్లి జోర్దార్ విలేఖరి:**విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, విజ్ఞానశాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ -- సైన్స్ సంబరాలు 2026 పోస్టర్‌ను ముల్కనూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు దాసరి రవీందర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా దాసరి రవీందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, సృజనాత్మకతను, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

జనవిజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కార్యదర్శి రామంచ భిక్షపతి మాట్లాడుతూ.. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను మూడు స్థాయిల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 12న పాఠశాల స్థాయిలో, నవంబర్ 21న మండల స్థాయిలో, నవంబర్ 28న జిల్లా స్థాయిలో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులలో దాగి ఉన్న శాస్త్రీయ ప్రతిభను వెలికితీయడంతో పాటు, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

విద్యార్థులందరూ ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.




ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు దాసరి రవీందర్, ఉపాధ్యాయులు, జనవిజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కార్యదర్శి రామంచ భిక్షపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెకుముకి రాళ్లు

**1. కుటుంబ జీవనం**
నగల మోజులో మగువలు
నారాజైన మొగోడి బతుకులు
చింతపడని భార్యల గొంతెమ్మ కోరికలు
చితికెల పడిన భర్త ఆర్థిక స్థితిగతులు
వినుకుంటే దేశిని వారి మాట ధన్యమే ఇక!

**2. మద్యపానం**
తాగి తాగి తనువు పాడై
చెప్పి చెప్పి చెవుల జోరీగై
అమితంగా తాగి ఆగమైన జీవితం
మితంగా ఉంటే ఏదైనా అమృతం
వినుకుంటే దేశిని వారి మాట ధన్యమే ఇక!

**3.యువత సంస్కృతిలో మార్పు**
సాంప్రదాయానికి సలాం చేసిరి నాటి యువతులు
పాశ్చాత్య ఫ్యాషన్‌కు గులాంగిరిలైరి నేటి యువతులు
పల్లెకు పాకిన విష సంస్కృతి
ఎన్నాళ్లకు వీరికి విముక్తి ప్రాప్తి?
వినుకుంటే దేశిని వారి మాట ధన్యమే ఇక!

**4.యువత ఆలోచనా విధానం**
ఆలోచనలు వాడి వేడి లేక యువకులు
వయసున్న వృద్ధాప్యంగల జాతకులు
జ్ఞానమున్న యోధులు విదేశీ దూతలు
అవిజ్ఞులు మెదడును పదును పెడితే జ్ఞానార్తులు
వినుకుంటే దేశిని వారి మాట ధన్యమే ఇక!

**దేశిని శ్రీధర్ గౌడ్**
**ప్రిన్సిపల్, ఎస్ ఆర్ జూనియర్ కళాశాల**

# మాతృమూర్తికి మాజీ మావోయిస్టు నేతల ఘన నివాళి



● ఆరెల్లి కొమురయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి

**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామాయపల్లి (బుధవారం పేట) గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీపీ, మాజీ మావోయిస్టు ఆరెల్లి కొమురయ్య గౌడ్ మాతృమూర్తి ఆరెల్లి గట్టుమల్లు ఇటీవల మృతి చెందడంతో మాజీ మావోయిస్టు నేతలు అయన కుటుంబాన్ని పరామర్శించారు.మాతృమూర్తి మరణవార్త తెలుసుకున్న మాజీ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యులు తిప్పిని తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ (సత్తన్న), సికాస వ్యవస్థాపకులు హన్స్‌రాజ్ అలియాస్ శంకరన్న తదితరులు బుధవారం పేటలోని ఆరెల్లి కొమురయ్య గౌడ్ నివాసానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆరెల్లి గట్టుమల్లు మృతి వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాతృమూర్తిని కోల్పోయిన ఆరెల్లి కొమురయ్య గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోయిన విషాద సమయంలో ఆరెల్లి కుటుంబానికి ధైర్యం చెబుతూ, వారి బాధలో పాలుపంచుకున్నారు.

మాజీ మావోయిస్టు నేతలు స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడ ంతో కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.

# ఏ ఐ కె ఎస్ 36వ మహాసభలను జయప్రదం చేయండి




● సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**నవంబర్ 15, 18 తేదీలలో నల్లగొండ లో, నిర్వహించే అఖిలభారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ మహాసభలను విజయవంతం చేయాలని, మంచిర్యాల జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి దాగం రాజారామ్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం తాండూరు మండల కేంద్రం ఐ బి లో మహాసభల గోడ ప్రతులను విడుదల చేశారు.మాసభలకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, కా, బృందా కారత్ ,మాజీ పార్లమెంటు సభ్యులు, అశోక్ దావలే, ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు, వీజు కృష్ణన్, ప్రధాన కార్యదర్శి,పోతినేని సుదర్శన్ రావు, తీగల సాగర్, తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.

అనంతరం మాట్లాడుతూ,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉధరవాద విధానాల వల్ల దేశంలోని రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనీ, పండించిన పంటకు కనీస న్యాయమైన మద్దతు ధర లభించకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా తదితర సామ్రాజవాద దేశాల ఒత్తిడికి తలొగ్గి చేస్తున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వల్ల వ్యవసాయం కూడా దేలైందనీ, వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ప్రాంతాలలో పనులు దొరకడం లేదనీ, దీనికి తోడు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే చర్యలు కారణమయ్యయ్యాయనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షులు వేల్పుల శంకర్,చింతపురి లక్ష్మణ్, తొగరి శ్రీనివాస్, బుర్ర రాగులయ్య, మాసాడి తిరుపతి, మాసాడి చిన్న తిరుపతి, కొమ్మ శంకర్, ఆయిల శంకర్, కొండు రాములు, రుకుం బాపు, పుట్ట సురేష్, వృద్ధార్థి శంకర్, జైనేని రాజయ్య పాల్గొన్నారు.

# డా. శ్రీనివాస్ రెడ్డికి జాతీయ పురస్కారం

**హసన్ పర్తి జోర్దార్ ప్రతినిధి:**కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్)లో శారీరక విద్య విభాగాధిపతి,సహాయ ఆచార్యులు డా. ఎం శ్రీనివాస్ రెడ్డికి ప్రతిష్టాత్మక డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం-2026 లభించింది. హైదరాబాద్‌కు చెందిన శిక్షా ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డును ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. శారీరక విద్య రంగంలో 26 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన శ్రీనివాస్ రెడ్డి,క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి, విద్యా, పరిశోధన రంగాల్లో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందు కున్నారు.ఈ సందర్భంగా కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు,కోశాధికారి పి. నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్,ప్రిన్సిపాల్ కె. అశోక్ రెడ్డి,అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.



# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా సర్పంచ్ వనం రామచంద్రరావు

● అనారోగ్యంతో మృతి చెందిన గడ్డం శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటుతూ లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రామచంద్రరావు మానవతా దృక్పథంతో స్పందించారు. గ్రామానికి చెందిన గడ్డం శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.నిరుపేద కుటుంబానికి చెందిన గడ్డం శంకర్ మృతితో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ వనం రామచంద్రరావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక చేయూత అందించి కష్టకాలంలో అండగా ఉంటానని భరోసా కల్పించారు.



గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా మానవతా దృక్పథంతో స్పందించి సహాయం అందించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. తమ కుటుంబ కష్ట సమయంలో అండగా నిలిచిన సర్పంచ్ వనం రామచంద్రరావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్, వార్డు సభ్యుడు మల్లారపు స్వామి, మాజీ సర్పంచ్ బి.వి. స్వామి గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు గొర్రె నరేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు తోగరి చంద్రయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అడ్డూరి ప్రవీణ్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు మినీ జాబ్ మేళా




**ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో చింతూరు:**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. మణిమాల తెలిపారు.ఈ జాబ్ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్, ఆంఫనల్, హీరో, అపోలో టైర్స్, డెక్కన్ కెమికల్స్ తదితర ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయి.10వ తరగతి,ఇంటర్,డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా,బీటెక్, బీఎస్సీ ఉత్తీర్ణులైన 18 నుంచి 35 ఏళ్లలోపు యువతీ యువకులు అర్హులని తెలిపారు.ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు జీతంతో పాటు ఇన్సెంటివ్‌లు, భోజనం, వసతి,రవాణా సౌకర్యాలుకల్పించనున్నట్లు పేర్కొన్నారు.

ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాలకు 9014279928, 8106872474 నంబర్లను సంప్రదించి జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
బుధవారం,
నవంబర్ 11 2026



# డ్రగ్స్ అడిక్షన్ దేశానికి ప్రమాదం

● ఆదిలాబాద్ ఎంపీ




**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడి అడిక్ట్ అవుతున్నారని, ఇది దేశానికి ప్రమాదకరమని ఎంపీ గోడం నగేశ్ ఆందోళన వ్యక్తంచేశారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కాలేజ్‌లో నిర్వహించిన యూత్ పార్లమెంట్‌లో ఆయన మాట్లాడారు. పంజాబ్ ఒకప్పుడు రైస్ బాల్ ఆఫ్ ఇండియా గా, ఆహార ఉత్పత్తులకు గనిలా ఉండేదని, కానీ నేడు అక్కడ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు.

# చెత్త కుప్పలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ఆదిలాబాద్‌లోని ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో ప్రజారోగ్య ప్రత్యేక విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ కార్యాలయం ఎదుట చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపిస్తూ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటుగా వెళ్లే వాహనదారులు, పాదచారులు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# జ్వాలా తోరణం కార్యక్రమానికి హాజరు కావాలి



● ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన, ఈవో గర్రెపల్లి వేణుగోపాల్.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**ఈనెల 24వ తేదీన కన్నాల బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటుచేసే జ్వాలాతోరణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామికి, క్యాంపు కార్యాలయంలో, ఆలయ ఈవో గర్రెపల్లి వేణుగోపాల్, అర్చకులతో కలిసి మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వయంభు వెలసిన శ్రీ బుగ్గ రాజా రాజేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల 24న నూతన జాలతోరణ మహోత్సవాన్ని నిర్వహించనున్నామని, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జ్వాలాతోరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


# నాగోబా ఆలయంలో

## ఆదివాసీ మహిళల జల్ల నృత్యాల సందడి



**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయానికి రెండు గ్రామాల మహిళా దండారి బృందాలు చేరుకున్నాయి. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. సిరికొండ మండలం రాయిగూడ గ్రామానికి చెందిన మహిళలు, ఇతర గ్రామాల ప్రజలు కలిసి నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏత్మాసార్ దేవతను స్మరిస్తూ సంప్రదాయ పాటలు పాడి జల్ల నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

# “అంద”శ్రీ లు



తెలుగు పాటల పుట్ట
ఆశు కవితల దిట్ట
భాషపైనా పట్ట!
ఓ కోయిలమ్మ !

ఉద్యమాల దివిటి
ఊపిరిని బిగబట్టి
ఉరికినట్టి జెట్టి
ఓ కోయిలమ్మ !

అక్షరాస్యత సున్న
ఆలోచనల మిన్న
ఆప్యాయతల జున్ను
ఓ కోయిలమ్మ !

నీవు పట్టిన తాపి
జీవితాలకు తీపి
కష్టమైనను హాపి
ఓ కోయిలమ్మ !

“మాయమైన మనిషి”
మనసు ధర్మం తెలిసి
చుక్కాని గా నిలిసే
ఓ కోయిలమ్మ !

నీవు”చెక్కిన కొమ్మ”
కాదులే అది”బొమ్మ “
కన్నులూరె చేమ్మ
ఓ కోయిలమ్మ !

జనమూగు”జాతర”
“జయగీతి”కే కదర
పరుల పాలనకు తెర
ఓ కోయిలమ్మ !

మాండలిక నీ తెలుగు
నింగినెగిరే పులుగు
జగము నిండా వెలుగు
ఓ కోయిలమ్మ !

వాగు వరదల జోరు
తీపి కవితలు హోరు
“అంది”యల జలతారు
ఓ కోయిలమ్మ !

తెలగాణ నీ శ్వాస
స్వంత పాలన ఆశ
బడుగు బాగే ధ్యాస
ఓ కోయిలమ్మ !

అందెశ్రీ గారికి వినమ్ర నివాళులతో.....

జమ్మి

# ట్రాన్స్ జెండర్లు వివక్ష, వేధింపులకు గురైతే

## వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి

● మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ.




**మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:**మంచిర్యాల జిల్లాలోని ట్రాన్స్‌జెండర్,లు ఏదైనా సందర్భంగా వివక్ష, వేధింపులకు గురైతే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలనీ, ట్రాన్స్ జెండర్ ప్రొటెక్షన్ జిల్లా ఇన్చార్జ్, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కోరారు.
మంగళవారం స్థానిక మహిళ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన ట్రాన్స్ జెండర్ ల హక్కులు, సంక్షేమం, చట్టపరమైన రక్షణ, హక్కుల,పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వారిని ఉద్దేశించి మాట్లాడారు,
ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం--2019 ప్రకారం ట్రాన్స్‌జెండర్లపై ఎలాంటి వివక్ష, వేధింపులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, విద్య, ఉపాధి,నివాసం తదితర రంగాల్లో ట్రాన్స్‌జెండర్ల హక్కులకు చట్టం రక్షణ కల్పిస్తుందని వివరించారు.
ఎవరైనా అవమానించినా, వేధింపులకు గురిచేసినా,తమ హక్కులకు భంగం కలిగించినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలోని ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా ట్రాన్స్‌జెండర్ల భద్రత, సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని,వారి హక్కులు, చట్టపరమైన రక్షణపై, సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.
సమాజంలో ట్రాన్స్‌జెండర్ల పట్ల ఎలాంటి వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ వారిని గౌరవంతో, సమానత్వ భావనతో చూడాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ హైమ, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిస్సహాయులకు న్యాయం అందించడమే న్యాయసేవల లక్ష్యం



**మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:**న్యాయాన్ని పొందలేని నిరుపేదలు, నిస్సహాయులకు ఉచితంగా, సమర్థవంతంగా, సత్వర న్యాయం అందించడమే న్యాయసేవాధికార సంస్థల ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సీహెచ్. పంచాక్షరి తెలిపారు.జాతీయ న్యాయసేవల దినోత్సవం, సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మొగుళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఉచిత న్యాయసహాయం పొందేందుకు అర్హులని తెలిపారు.చిన్నారులపై జరిగే పోక్సో నేరాలు, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బాలల హక్కులు, నిర్బంధ విద్యపై అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి తాడూరి మహతి వైష్ణవి, జడ్జి జి. అఖిల, సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, ఎస్సై ఎం. సురేష్, ఎంఈఓ కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్లు మంగళపల్లి శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పైపులో బీటలు.. అధికారుల పనితీరులో లోపాలు!

● రెండు రోజులుగా డ్రైనేజీలో కలుస్తున్న మిషన్ భగీరథ తాగునీరు అంబేద్కర్ నగర్‌లో నీటి కష్టాలు.. మరోవైపు వృథాగా పోతున్న విలువైన జలాలు



**మంథని జోర్దార్ ప్రతినిధి:**ఒకవైపు ప్రతి నీటి బొట్టును పొదుపు చేయాలని ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పిస్తోంది..
మరోవైపు ప్రజలకు తాగు నీరు అందించాల్సిన మిషన్ భగీరథ పైపులైన్లే లీకే జీలతో నీటిని వృథా చేస్తున్నా సంబంధిత అధికారుల్లో చలనం కనిపించడం లేదు.
ప్రభుత్వ లక్ష్యానికి క్షేత్రస్థాయి నిర్లక్ష్యం అడ్డంకిగా మారుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
మంథని పట్టణం లోని పోలీస్ స్టేషన్ సమీపంలో డ్రైనేజీ కాలువ పక్కన ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ పగిలి రెండు రోజులుగా తాగునీరు నిరంతరంగా వృథాగా ప్రవహిస్తోంది.
పైపు నుంచి బయటకు వస్తున్న విలువైన నీరు డ్రైనేజీ కాలువలో కలిసిపోతున్నా మరమ్మతులు చేపట్టేందుకు అధికారులు స్పందించకపోవడం స్థానికులను విస్మయానికి గురి చేస్తోంది.

**ఒకచోట నీటి కష్టాలు.. మరోచోట నీటి వృథా!**

పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా సక్రమంగా తాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
తమకు అవసరమైన నీరు సక్రమంగా అందని పరిస్థితుల్లో, మరోవైపు పైపులైన్ పగిలి వేలాది లీటర్ల నీరు వృథాగా పోతుండటం అధికారుల పనితీరుకు నిదర్శనమని విమర్శిస్తున్నారు.

**రెండు రోజులైనా స్పందన కరువు!**

పైపులైన్ పగిలిన విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ రెండు రోజులుగా సమస్య అలాగే ఉండటంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి మరమ్మతులతో పరిష్కరించగల సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్ల విలువైన తాగునీరు వృథా అవుతోందని మండిపడుతున్నారు.

**ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందా?**

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో పైపులైన్ల నిర్వహణ, పర్యవేక్షణ సక్రమంగా లేకపోతే పథకం ఆశయం ఎలా నెరవేరుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పగిలిన పైపులైన్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టడంతో పాటు నీటి వృథాను అరికట్టాలని, అంబేద్కర్ నగర్ ప్రజలకు సక్రమంగా తాగునీరు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# పుష్కరాల వేళ,మంథని రోడ్లకు మహర్దశ ఎప్పుడో!

● రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలి.. విద్యుత్ స్తంభాల తరలింపునకు కలెక్టర్ ఆదేశాలు
● మంథని--గోదావరిఖని రహదారి, పుష్కర ఘాట్, మహాలక్ష్మి, ఆలయ రోడ్డు పనులపై క్షేత్రస్థాయి పరిశీలన



**మంథని జోర్దార్ ప్రతినిధి:**గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని మంథని పట్టణంలో చేపట్టిన రోడ్ల నిర్మాణం, విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు, స్థానిక ప్రజలకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలోని మంథని--గోదావరిఖని ప్రధాన రహదారి, పుష్కర ఘాట్ సమీపంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు, మహాలక్ష్మి ఆలయ రోడ్డు విస్తరణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**విద్యుత్ స్తంభాలే అడ్డంకులా?**

రోడ్డు విస్తరణ పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపుపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్తంభాల తరలింపు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయ లోపంతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.

**పనుల్లో వేగం.. నాణ్యతలో రాజీ వద్దు**

మంథని--గోదావరిఖని రహదారి, పుష్కర ఘాట్ రోడ్డు, మహాలక్ష్మి ఆలయ రోడ్డు విస్తరణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**పుష్కరాల నాటికి అందుబాటులోకి రావాలి**

గోదావరి పుష్కరాల నేపథ్యంలో మంథని పట్టణానికి భక్తులు, సందర్శకుల రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున రోడ్డు పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా నిర్మాణ, విస్తరణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కాంట్రాక్టర్ జి. దేవేందర్ రెడ్డి (జీవీఆర్), మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సామర్థ్యానికి అదనపు బలం

## రత్నాపూర్ సబ్‌స్టేషన్‌కు రూ.2 కోట్ల నిధులు!

● మరో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు
నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం
● ఎస్ఈ గంగాధర్



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**రత్నాపూర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సబ్‌స్టేషన్ సామర్థ్యాన్ని పెంచుతూ సుమారు రూ.2 కోట్ల వ్యయంతో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు ఆధునిక విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేస్తోంది.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి సూపరింటెండింగ్ ఇంజినీర్ వడ్లకొండ గంగాధర్ పరిశీలించారు.
సుమారు రూ.2 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**విద్యుత్ సామర్థ్యం రెట్టింపు దిశగా..**

ప్రస్తుతం ఉన్న 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు అదనంగా మరో 5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం సుమారు రూ.1.12 కోట్లు ఖర్చు చేస్తున్నారు. మిగిలిన నిధులతో లైన్ బ్రేకర్లు, 33 కేవీ బస్సులు తదితర విద్యుత్ పరికరాల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

**నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు**

ఈ సందర్భంగా ఎస్ఈ గంగాధర్ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా అదనపు 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించి, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.ఈ పరిశీలనలో మంథని ఆపరేషన్స్ డీఈ వెగ్గలం ప్రభాకర్, ఎంఆర్టీ డీఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ రాజమల్లు, ఐఎం గ్రేడ్-1 రాజలింగు, ఎస్ఎల్ఐ మౌలానా, లైన్ ఇన్‌స్పెక్టర్ ఉడుత భూమయ్య, లైన్‌మెన్ బంగారు శివకుమార్, జేఎల్ఎం ఈశ్వరోజు ప్రభాకర్, ఆపరేటర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు

**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం అర్జుని గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పొలాల్లోకి దూసు కెళ్లింది. ఈ ప్రమాదంలో ఒక యువకుడు అక్కడి కక్కడే మృతిచెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికుల వివరాల ప్రకారం.. ఉట్నూర్ మండలం సాలెవాడ (కొలంగుడ) గ్రామానికి చెందిన టేకం నవీన్, టేకం సిద్ధేశ్వర్ లోకరి గ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరి గింది. గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం



ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

# ఎంపేడులో అక్రమ ఇసుక రవాణాపై

# పాలకవర్గం ఉక్కుపాదం!



● ఇకపై అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు.
● భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యంగా కీలక నిర్ణయం

**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామంలో అక్రమ ఇసుక రవాణాపై గ్రామ పంచాయతీ పాలకవర్గం సీరియస్ అయింది. గ్రామంలో కొం తకాలంగా నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఇసుక తరలింపుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం ట్రాక్టర్ యజమానులు, సంబంధిత వ్యక్తులను పంచాయతీ కార్యాలయానికి పిలిపించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ.. అక్రమంగా ఇసుకను తరలించడం వల్ల భూగర్భ జలాలు అ డుగంటిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్య క్తం చేసింది. ఇప్పటికే ప్రతికూల వాతావరణ పరిస్థితులతో నీటి వనరులు తగ్గుతున్న నేపథ్య ంలో ఇసుక తవ్వకాలు కొనసాగితే భవిష్యత్తులో గ్రామంలో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్ర రూపం దాల్చుతాయని హెచ్చరించింది. ఇకపై ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవా ణాకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్, ఉపస ర్పంచ్, వార్డు సభ్యులు స్పష్టం చేశారు.

**పాలకవర్గానికి యువత అభినందనలు**

గ్రామ భవిష్యత్తు, భూగర్భ జలాల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని అక్రమ ఇసుక రవాణాపై కఠిన నిర్ణయం తీసుకున్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఎంపేడు గ్రామ యువత ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. గ్రామ ప్రయో జనాల కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతి స్తూ పాలకవర్గానికి అభినందనలు తెలిపింది.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన

## టేకుమట్ల మండల బీఆర్ఎస్ నాయకులు

**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:**మొగుళ్లపల్లి మండలం లోని రెండు గ్రామాలకు చెందిన బాధిత బీఆర్ ఎస్ కుటుంబాలను టేకుమట్ల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మొగుళ్లపల్లి మండలం పర్లపెల్లి గ్రామ సర్పంచ్ జోరుక సద య్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెంద డంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా కొర్కి శాల గ్రామ మాజీ సర్పంచ్ దానబోయిన రాము లు కుమారుడు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటు ంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టేకుమట్ల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, నా యకులు బండెల నరేష్, మారం లింగారెడ్డి,



గువ్వాడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా

# హరిహర క్షేత్రం ట్రస్ట్



● సంతాప భోజన ఏర్పాట్లకు పత్తి దేవేందర్ రెడ్డి ఆర్థిక సాయం

**వీణవంక జోర్దార్ ప్రతినిధి)**ఆపదలో ఉన్నవారికి అ ండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటు తూ హరిహర క్షేత్రం నర్సింగాపూర్ పోషక సమితి ట్రస్ట్ సభ్యులు సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన రాచర్ల ఓదెలు ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుటుంబా నికి అండగా నిలిచారు. సుమారు 20 మంది సమీప కుటుంబ సభ్యులకు సంతాప భోజన ఏర్పాట్ల నిమిత్తం ట్రస్ట్ సభ్యుడు పత్తి దేవేందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు.ట్రస్ట్ సభ్యులు తమ కుటుంబాల్లో జరిగే పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో విరాళాలు అందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమా లను నిరంతరం కొనసాగించాలని ముందుకు రావడం అభినందనీయమని ట్రస్ట్ ప్రతినిధులు పే ర్కొన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తోడ్పాటునందించడం ద్వారా సమాజంలో సేవా భావం, మానవత్వం పెంపొందుతాయని తెలిపారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా

## ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన చట్టపరమైన చర్యలు తప్పవ్

● రౌడీషీటర్లకు బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ హెచ్చరిక.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం క లిగించిన, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన, కఠిన చర్యలు తప్పవని బెల్లంపల్లి ఏసీపీ,వి కిరణ్ కుమార్, రౌడీ షీటర్లను హెచ్చరించారు.
మంగళవారం తాళ్ల గురిజాల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన
కార్యక్రమంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రౌడీషీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోశాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపడుతోందనీ, నేరాలు, అసా ంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో భాగంగా రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంటుందని, పలు



సూచనలు చేశారు.
గతంలో వివిధ నేరాలకు పాల్పడి రౌడీషీట్లు కలి గిన వ్యక్తులు ఇకనైనా తమ ప్రవర్తన మార్చు కోవాలని, గొడవలు, దాడులు, బెదిరింపులు, దౌ ర్జన్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ప్రశాంత వాతావరణానికి సహకరించాలని, ము ఖ్యంగా యువత చెడు అలవాట్లకు, అసాంఘిక కార్యకలాపాలకు, దూరంగా ఉండాలని సూచిం చారు.తెలిసి తెలియని వయసులో కేసుల్లో ఇరు క్కొని బాధపడుతున్న వారు ఇప్పటికైనా
కుటుంబ సభ్యుల బాధ్యతలను గుర్తించి గౌర వప్రదమైన జీవనం సాగించాలని హితవు పలి కారు. సబ్ డివిజన్ పరిధిలో జరిగే అనుమా నాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉం టుందని, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని ప్రజల భద్రత, నేరాల నియంత్రణే పోలీసుల ప్రధాన లక్ష్యమని,
నేరరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమములో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం, దేవయ్య, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనూక్, డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల సీఐ, లు, ఎస్సైలు, పాల్గొన్నారు.

# అవమానించిన చోటే సముచిత గౌరవం



● గిరిజన సమాజానికి దక్కిన రాజకీయ గుర్తింపు

**జోర్దార్ ముత్తారం ప్రతినిధి:**రాజకీయాల్లో అవమానా లు ఎదురైన చోటే అరుదైన గుర్తింపు గౌరవం లభించింది. తమకు రాజకీయంగా పెద్దపీట వేసి, సముచిత గౌరవం కల్పించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. మల్హర్ మండలం కొయ్యూర్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి స్థానిక నేతలు పాలాభి షేకం నిర్వహించి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి నస్పెండ్ అయిన స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలకు ఎంపీ వంశీకృష్ణ రాజకీయ అండగా నిలిచారు.కేంద్ర ప్రభుత్వ పరి ధిలోని ప్రతిష్టాత్మక కమిటీల్లో మల్హర్ మండల నేతలకు స్థానం కల్పించడంపై హర్షం వ్యక్తమై ంది.రైల్వే సలహా మండలి సభ్యురాలిగా లకావత్ లక్ష్మి,టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా లకావత్ సవేందర్, మహమ్మద్ కలిముద్దీన్, దేవి భూమయ్యలకు పదవులు లభించాయి.తమ గిరి జన సమాజానికి రాజకీయంగా సముచిత ప్రాధా న్యత కల్పించడమే కాకుండా కీలక పదవుల్లో అవకాశం కల్పించడంపై ఆనందం వ్యక్తం చేశారు.
తమను గుర్తించి గౌరవించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు.

# గ్రామ పంచాయతీలకు కొత్త బ్యాంక్ ఖాతాలు




**జోర్దార్ ప్రతినిధి:**రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సొంత ఆదాయం (ఓఎస్ఆర్), ఖర్చుల నిర్వహణ కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతాలను తెరవాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ డి.దివ్య కీలక ఉత్తర్వులు జారీ చేశారు. పంచా యతీరాజ్ చట్టం-2018 ప్రకారం పంచాయతీ లకు వచ్చే అన్ని రకాల ఆదాయాలు, నిధులను వెంటనే జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకు లు లేదా పోస్టాఫీసుల్లో జమ చేయాల్సి ఉంటుం ది. ఇందులో భాగంగా జీపీల సొంత ఆదాయం, వ్యయాల కోసం ప్రత్యేకంగా 'జీరో బ్యాలెన్స్ సేవిం గ్స్ ఖాతాలు' ప్రారంభించాలని అన్ని జిల్లాల పంచాయతీ అధికారులను (డీపీఓలను) ఆదేశిం చారు.
జీపీల నూతన ఖాతాల నిర్వహణ బాధ్యత లను ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ముప్పై ఒక జిల్లాలను ఈ రెండు బ్యాంకులకు విభజించారు.
సంబంధిత డీపీఓలు ప్రక్రియను స్పీడప్ చేయాలని కమిషనర్ ఆదేశించారు.

# జర్నలిస్టులకు 300 లగేజ్ బ్యాగుల పంపిణీ



● సొంత ఖర్చులతో బహుమతులందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:**వికారాబాద్ పట్టణం లోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) వికారాబాద్ జిల్లా తృతీ య మహాసభకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తన సొంత ఖర్చులతో 300 మంది జర్నలిస్టులకు లగేజ్ టూ ర్ బ్యాగులను బహుమతిగా అందజేశారు. జర్నలి స్టుల పట్ల తనకున్న అభిమానాన్ని ఈ సందర్భం గా చాటుకున్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునే పంటల సాగుపై

## రైతులకు అవగాహన కల్పించాలి



**వరంగల్,జోర్దార్ ప్రతినిధి:**కిసాన్ మేళాలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశి ంచారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆత్మ ఆధ్వ ర్యంలో నిర్వహించనున్న కిసాన్ మేళా ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గే అవకాశాల నేపథ్యంలో తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలు, నీటి పొదుపు విధానాలపై రైతులకు వివరించాలని సూచించారు. పంట రుణాలు, సోలార్ పథకాలు, ప్రభుత్వ పథకాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించేలా ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయాల న్నారు.
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సమాచారాన్ని ఒకే వేదికపై అందించాలని తెలిపారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఎల్. కిషోర్ కుమార్,వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, ఆత్మ పీడీ విజయ నిర్మలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీతంపేటలో ఘనంగా సంప్రదాయ

# బతుకమ్మ వేడుకలు



● పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:**హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో దీపా వళి పర్వదినాన్ని పురస్కరించుకుని నేతకాని కుల స్తులు సంప్రదాయ బద్ధంగా ప్రత్యేక బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల కు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హను మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవడం అభి నందనీయమన్నారు. ప్రతి కులానికి ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు ఉంటాయని, వాటిని భావితరాలకు అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షుడు రేణుకుంట్ల అశోక్, నాయకులు, సర్పం చులు, నేతకాని కులస్తులు, గ్రామ పెద్దలు, మహి ళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడి అండగా నిలిచినా బిజెపి నాయకుడు




● మానవత్వమే నిజమైన సేవ.ఆపదలో అండగా నిలవడమే నాయకత్వం!

**జోర్దార్ ముత్తారం ప్రతినిధి:**మంథని నియోజకవర్గం కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గయ్య వెరికోస్ వ్యాధితో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స వెళ్ల గా వారు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మం థని నియోజకవర్గ నాయకుడు చల్లా నారాయణ రెడ్డి ఆసుపత్రి వైద్యులతో స్వయంగా మాట్లాడి, సుమారు రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించేలా చొరవ తీసుకున్నారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెబుతూ అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే ప్రయోగశాలలే పాఠశాలలు

**నవంబరు 11 న జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా** విద్యా దానం మహా దానం.విద్య లేని వాడు వింత పశువు.చీకటిని పారద్రోలి జ్యోతి వెలిగించేది విద్య మాత్రమే.మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి విద్య దోహదం చేస్తుంది.భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు ,విద్యావేత్త, తత్వవేత్త, మైనారిటీ నాయకుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన గుర్తింపుగా మౌలానా జన్మదినం సందర్భంగా నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవంగా భారత ప్రభుత్వం 2008 లో ప్రక టన చేసింది. ఆయన 1947 నుండి 1958 వరకు విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. మౌలానా ఒక సంఘసంస్కర్త, విద్య ద్వారానే దేశాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉన్న నాయకుడు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, మౌలానా సయ్యద్ అబుల్ కలాం గులాం ముహి యుద్దీన్ అహ్మద్ బిన్ ఖైరుద్దీన్ అల్ హుస్సేన్.ఆజాద్ అనే పేర్లతో పిలుస్తారు. నవంబర్ 11,1808 లో జన్మించాడు. 11 సంవత్సరాల వయస్సులో తల్లి మరణం తీరని లోటు.తన 13 వ ఏట యువ జులేఖా బేగం తో వివాహం అయింది. అబుల్ కలాం గొప్ప పండితుడు, జర్నలిస్టు, భారత దేశానికి ఆయన చేసిన అతిపెద్ద సహకారం విద్య బహుమతి. అందుకే 19 20 లో ఉత్తరప్రదేశ్ లోని అలీగడ్ జామియా మిలియా ఇస్లాం మిక్ ఫౌండేషన్ కమిటీకి సభ్యుడిగా ఎన్నికైనాడు. అతి చిన్న వయసు 30 సంవత్సరాల కే భారత జాతీయ కాంగ్రెస్ కు 1940 నుండి 1945 మధ్య




కాలంలో అధ్యక్షుడైనాడు. ప్రారంభంలో తన తండ్రి తన కు గురువు. ఉర్దూలో అనేక కవితలు రాశాడు.

1912లో మౌలానా ముస్లింల లో దేశభక్తిని పెంపొందించుటకు,బ్రిటిష్ ప్రభుత్వ విధానాలపై దాడి చేయుటకు మౌలానా "ఆల్– హిలాల్ "అనే ఉర్దూ వార పత్రికలు ప్రారంభించాడు.

ఆధునిక ఐ ఐ టి లు మౌలానా అబ్దుల్ కలాం ఆలోచనలే, 1951లో భారతదేశంలోని మొట్టమొదటి ఐ ఐ టి (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) ఖరగ్ పూర్ లో స్థాపించాడు. ఢిల్లీలోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, 1934:లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటుకు ఆయనే బాధ్యత వహించాడు. బెంగళూరు లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐ ఐ ఎస్ సి) ఏర్పాటుకు కృషి చేసాడు.వీటి ఏర్పాటు భారతదేశం సాంకేతిక విద్య మరియు పరిశోధన పురోగతిలో మైలురాయిగా చెప్పవచ్చును

1948 జనవరి 16న ఒక సందర్భంలో ఆయన మాట్లాడుతూ, మనం ఒక్క క్షణం కూడా మర్చిపోకూడదు, కనీసం ప్రాథమిక విద్యను పొందడం ప్రతి వ్యక్తి జన్మహక్కు, అది లేకుండా పౌరుడిగా తమ విధులను నిర్వర్తించలే డు అన్నాడు

దేశాభివృద్ధిలో విద్య పోషించే ప్రాధమిక పాత్ర అని అన్నారు.అంతేకాకుండా సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వయోజన విద్య, అక్షరాస్యతకు ఉత్సాహం ఇచ్చాడు. అలాగే విద్య మరియు సంస్కృతిని ప్రోత్సహించుటకు సంగీత నాటక అకాడమీని 1953 లో స్థాపించాడు, 1954 లో లలిత కళా అకాడమీ ని స్థాపించాడు.

స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ ను స్థాపించిన ఆయన 14 సంవత్సరాల వయసు వరకు పిల్లలందరికీ ఉచిత మరియు తప్పనిసరి విద్య బాలబాలికలకు అవసరమ ని చాటి చెప్పాడు.

మైనారిటీ విద్య బలోపేతానికి విద్యార్థులకు సహాయం రూపంలో అందించుటకు ఫెలోషిప్ లను ప్రవేశపెట్టాడు.

భవిష్యత్తు పౌరులను ఉత్పత్తి చేసే ప్రయోగశాలలే" పాఠశాలులిఅన్న ఆయన దేశంలో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కు వన్నె తెచ్చాడు. ఆయన మరణానంతరం 1992 లో భారతదేశ అత్యున్నత పురస్కారమైన ' భారతరత్న బిరుదు ఇవ్వడం జరిగింది.

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా నవంబర్ 11 న పాఠశాలలు, కళాశాలల్లో వ్యాస రచన,ర్యాలీలు ,ఉపన్యాస పోటీలు ,సెమినార్లు ,నిర్వహిస్తూ ,స్వతంత్ర భారతంలో విద్యావ్యాప్తికి చేసిన కృషిని స్మరించుకుందాం. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.విద్యాశాఖ మంత్రిగా మౌలానా అన్నట్లుగా విద్య పోషించే స్థాయిలో ఉండాలంటే విద్యారంగం మొత్తం ప్రభుత్వ ఆధీనంలో నే ఉండాలి.విద్య సామాన్యునికి బారం కాకుండా ఉన్నప్పుడే దేశాభి వృద్ధిలో విద్య ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చును.విద్యా రంగం లో సమూల మార్పులు రావాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో అధిక నిధులు కేటాయించాలని మనవి.అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రతీ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని మనవి.విద్యా రంగంలో, అక్షరాస్యత లోతెలంగాణ రాష్ట్రం ముందజలో నిలపడానికి అందరం కృషి చేద్దాం

**(నవంబర్ 11,జాతీయ విద్యా దినోత్సవం,మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా)**

కామిడి సతీష్ రెడ్డి,
జడల్ పేట భూపాల్ పల్లి జిల్లా
9848445134.

## 30 శాతం కమిషన్ అడుగుతూ
## అభివృద్ధి పనుల బిల్లులు అడ్డుకుంటున్నారు

- ఉప సర్పంచ్‌పై సర్పంచ్ ఆరోపణలు
- కలెక్టర్‌కు ఫిర్యాదు



**హుజూరాబాద్.జోర్దార్ ప్రతినిధి:**గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులపై జాయింట్ చెక్‌పవర్ సంతకాలు చేయాలంటే 30 శాతం కమిషన్ ఇవ్వాలని ఉప సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేస్తున్నారని సర్పంచ్ వంతుల కస్తూరి ఆరోపించారు. కమిషన్ ఇవ్వకపోతే బిల్లులపై సంతకాలు చేయబోనంటూ అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆమె మండిపడ్డారు.ఈ వ్యవహారంపై కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఇన్‌చార్జి ఎంపీఓ చెల్పూర్‌లో విచారణ చేపట్టారు. అనంతరం విలేకరులతో సర్పంచ్ మాట్లాడుతూ పాలకవర్గం ఆమోదంతో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు నిలిచిపోవడంతో ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నానని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గతంలో దళితవాడల ప్రజలను కించపరుస్తూ మాట్లాడినట్లు ఆరోపణలకు సంబంధించిన ఆడియో రికార్డులను మీడియా ఎదుట ప్రదర్శించారు. గతంలో దళితులను అవమానించిన ఘటనపై ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన విషయాన్ని గుర్తుచేశారు.

కలెక్టర్‌కు సమర్పించిన ఆధారాలను నిష్పక్షపాతంగా పరిశీలించి ఉప సర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కస్తూరి కోరారు.

## ఫార్మసిస్టులపై దాడులను సహించేది లేదు

- రాహుల్‌పై దాడిని ఖండించిన ఫార్మసిస్టు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ బొమ్మెర



**కామారెడ్డి.జోర్దార్ ప్రతినిధి:**జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో సీనియర్ ఫార్మసిస్ట్, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు రాహుల్‌పై జరిగిన దాడిని తెలంగాణ ఫార్మసిస్టు సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ బొమ్మెర తీవ్రంగా ఖండించారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించే ఫార్మసిస్టులపై దాడులు జరగడం దురదృష్టకరమని అన్నారు.

ఈ ఘటనపై రాహుల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు నవంబర్ 6న హైదరాబాద్‌లో కమిషనర్ అవినాష్ మోహంతిని కలిసి వివరించారని తెలిపారు. ఫార్మసిస్టులు భయపడాల్సిన అవసరం లేదని,దాడులు, వేధింపులకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు.అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్టులు లేకుండా మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని, ఫార్మసిస్టుల సర్టిఫికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టాలని ప్రవీణ్ బొమ్మెర డిమాండ్ చేశారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణపై వచ్చిన ఆరోపణలపైనా నిష్పక్షపాతంగా విచారణ జరపాలన్నారు. ఫార్మసిస్టులపై దాడులు, వేధింపులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఫార్మసిస్టులకు భద్రత కల్పించి ఫార్మసీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అలనాటి జ్ఞాపకాలకు అద్దం పట్టిన
## అల్ఫోర్స్ 'నాస్టాల్జియా' వేడుకలు




- పాత తరం జీవనశైలి, సంప్రదాయాలను నేటి తరానికి పరిచయంలి
- తల్లిదండ్రుల రెట్రో డ్యాన్స్, వింటేజ్ ఫ్యాషన్ ర్యాంప్ వాక్ ప్రత్యేక ఆకర్షణ

**కరీంనగర్, జోర్దార్ ప్రతినిధి:**అలనాటి మధుర జ్ఞాపకాలను మరోసారి కళ్లముందు సాక్షాత్కరింపజేస్తూ కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్ ప్రైమరీ క్యాంపస్, ఎస్6 క్యాంపస్‌లో నిర్వహించిన 'నాస్టాల్జియా' వేడుకలు ఘనంగా జరిగాయి. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతకాలపు జీవన విధానాలు, సంప్రదాయాలు, సంస్కృతిని నేటి తరానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఒకప్పుడు ప్రజల నిత్యజీవితంలో భాగమైన బావి, చేతిపంపు, పాతకాలపు ఇళ్లు, వంటపాత్రలు, గృహోపకరణాలు, ఎస్టీడీ బూత్‌లు, ఉత్తరాల పెట్టెలు, తపాలా సేవలను ప్రత్యేకంగా ప్రదర్శించడం ఆకట్టుకుందన్నారు.

ప్రాచీన నాణేలు, పాతకాలపు కరెన్సీ, నాణేల మార్పిడి విధానం, సైకిల్, ఎడ్లబండి, మినీ బస్సుల ప్రదర్శనలు గతకాలపు ఆర్థిక, రవాణా వ్యవస్థలను గుర్తుచేశాయి. రేడియో, టేప్ రికార్డర్, డ్రమ్స్, పియానో వంటి పరికరాలు ఆనాటి సంగీత, వినోద ప్రపంచాన్ని మరోసారి పరిచయం చేశాయి. పాతకాలపు ఆహార సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆహారపు దుకాణాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 'డాన్స్ త్రూ ది డికేడ్స్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు ప్రదర్శించిన రెట్రో, వింటేజ్ నృత్యాలు ప్రేక్షకులను అలరించగా, వింటేజ్ ఫ్యాషన్ ర్యాంప్ వాక్ ఆనాటి వస్త్రధారణ, సంప్రదాయ శైలులను ప్రతిబింబించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పాతకాలపు వస్తువులు, జీవన విధానాలు, ఆహారపు అలవాట్లు, సంగీతం, నృత్యాలు, ఫ్యాషన్‌లను ఒకే వేదికపై ప్రదర్శించడం ద్వారా నాస్టాల్జియా వేడుక గతానికి, వర్తమానానికి మధ్య వారధిగా నిలిచిందని డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ వేడుకలు తల్లిదండ్రులకు పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ, విద్యార్థులకు సరికొత్త అనుభూతిని అందించాయి.

## రాజ్యాంగ పరిరక్షణలో
## న్యాయవాదుల పాత్ర కీలకం!





- ప్రజాస్వామ్యాన్ని కాపాడితేనే ప్రజల హక్కులకు రక్షణ
- ఐఎల్‌పీఏ 6వ రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- ఈ నెల 14న హనుమకొండలో రాష్ట్రస్థాయి న్యాయవాదుల సమ్మేళనం

**హనుమకొండ, జోర్దార్ ప్రతినిధి:**ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ద్వారానే ప్రజల హక్కులు, స్వేచ్ఛకు భరోసా లభిస్తుందని, ఈ దిశగా న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, రాజకీయ విలువలు, మానవీయ సూత్రాలపై సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడంలో న్యాయవాదులు ముందుండాలని పిలుపునిచ్చారు.

హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐఎల్‌పీఏ) 6వ రాష్ట్ర సదస్సు పోస్టర్లు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ పార్టీలతోనే సమాజంలోని అన్ని సమస్యలకు పరిష్కారం లభించదని, ప్రజల్లో రాజ్యాంగ విలువలు, హక్కులు, బాధ్యతలపై చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులు సామాజిక బాధ్యతతో ముందుకొస్తే సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు.

### 14న హనుమకొండలో రాష్ట్ర సదస్సు

ఈ నెల 14న హనుమకొండ హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్‌లో ఐఎల్‌పీఏ 6వ రాష్ట్ర సదస్సు నిర్వహించనుండటం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క, హైకోర్టు మాజీ న్యాయమూర్తి, సీనియర్ సిటిజన్స్ కమిషన్ కమిషనర్ ఈద తిరుమలదేవి, వరంగల్ జిల్లా న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా న్యాయమూర్తి ఎం.ఆర్. సునీతతో పాటు పలువురు ప్రముఖులు, వివిధ రంగాల మేధావులు ఈ సదస్సుకు హాజరు కానున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

### మేధావులకు ఆహ్వాన పత్రికలు

సదస్సు నిర్వహణలో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ వై. ఎంకయ్య, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిమ్మ సుదర్శన్, ఆదర్శ న్యాయ కళాశాల చైర్మన్ బూర విద్యాసాగర్, ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి రమేష్‌లను ఐఎల్‌పీఏ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు.

### సామాజిక న్యాయమే ప్రధాన ఎజెండా

ఈ సందర్భంగా ఐఎల్‌పీఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, సదస్సు కన్వీనర్ చిల్ల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని ప్రధాన ఎజెండాగా చేసుకుని ఐఎల్‌పీఏ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. న్యాయ వ్యవస్థలోని విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, సామాజిక బాధ్యతలపై విస్తృత చర్చకు రాష్ట్ర సదస్సు వేదిక కానుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్ల నుంచి న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎల్‌పీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తీగల జీవన్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జన్ను పద్మ, జిల్లా నాయకులు విలాసాగరం సురేందర్ గౌడ్, పూసపల్లి శ్రీనివాస్, నమ్మనీ చంద్రశేఖర్, జన్ను ఆనంద్ కుమార్, జంగా స్వప్న, గురిమిల్ల రాజు, ఎలమాద్రి రవి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు
## స్టేషనరీ వస్తువుల పంపిణీ



**జోర్దార్ ప్రతినిధి -వరంగల్:**వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం దాతృత్వంతో కూడిన ఒక విశిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. కీర్తిశేషులు శ్రీ కొరివిపాడు శేషయ్యశెట్టి గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ధర్మపత్ని యశోద గారు, కుమారుడు సూర్యనారాయణ గారు, కోడలు హారిక గారు విద్యార్థులకు అభయహస్తం అందించారు. ఉపాధ్యాయుడు పోగు అశోక్, హెల్పింగ్ హోర్ట్స్ సొసైటీ రామకృష్ణ ప్రోద్బలంతో విద్యార్థుల విద్యావసరాల నిమిత్తం సుమారు 14,000 రూపాయల విలువైన స్టేషనరీ వస్తువులను ఆ కుటుంబ సభ్యులు స్వయంగా బహుకరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ... విద్యార్థులు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పుట్టా రమేష్ దాతల కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ముందుకు వచ్చిన కొరివిపాడు కుటుంబ సభ్యుల సేవాదృక్పథం ఎందరికో ఆదర్శనీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజమౌళి, కొంగ శ్రీనివాస్, తిలక్, గౌస్, ప్రగత్, ప్రసాద్, శైలజ, కరుణ కుమారి, పావని తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళను దూషించిన ఆరోపణలు
## కాంగ్రెస్ నేతపై సస్పెన్షన్ వేటు.?

- నగరంపల్లి పోరెడ్డి తిరుపతి రెడ్డిపై పార్టీ క్రమశిక్షణ కమిటీ చర్యలు
- క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు: మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్

**మంథని, జోర్దార్ ప్రతినిధి:**దళిత మహిళను దూషించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నగరంపల్లి గ్రామానికి చెందిన పోరెడ్డి తిరుపతి రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేసింది. మంథని మండల పరిధిలో చోటుచేసుకున్న ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఇటీవల ఓ దళిత మహిళను తిరుపతి రెడ్డి దూషించినట్లు ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారం పార్టీ వర్గాల దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ నిర్ణయం మేరకు ఆయనను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ప్రకటించారు.ఈ సందర్భంగా అయిలి ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీ నిబంధనలను ఉల్లంఘించే వారు ఎవరైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదని, అవసరమైతే సస్పెన్షన్‌తో పాటు పార్టీ నుంచి బహిష్కరణకు కూడా వెనుకాడబోమని




తెలిపారు.దళిత మహిళను దూషించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, బాధిత మహిళ స్పందన తెలియాల్సి ఉంది.

## వ్యవసాయ శాఖలో బదిలీలకు మోక్షం ఎప్పుడు?

- ఏళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులు
- అమలు కాని జీఓ 38.. పట్టించుకోని షెడ్యూల్
- బదిలీల కోసం ఏఓలు, ఏడీఏల ఎదురుచూపులు
- ప్రభుత్వం అనుమతిస్తే దసరాకు బదిలీలు చేపట్టాలని అధికారుల విజ్ఞప్తి

**(జోర్దార్ అగ్రికల్చర్ బ్యూరో చీఫ్)**వ్యవసాయ శాఖలో బదిలీల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యోగుల్లో ఉత్కంఠ నెలకొంది. ఒకే స్థానంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీల ద్వారా అవకాశం కల్పించాలని ఉద్యోగ వర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి.

బదిలీలకు సంబంధించిన జీఓ 38 అమలు కాకపోవడం, నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో ఏఓలు, ఏడీఏలు సహా పలువురు ఉద్యోగులు ఎదురుచూపులు చూడాల్సి వస్తోంది. మినిస్టీరియల్ సిబ్బంది పనితీరు కారణంగానే ప్రక్రియలో జాప్యం జరుగుతోందని ఓ ఉద్యోగ సంఘం అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి బదిలీలకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని, దసరా పండుగ సమయంలోనే బదిలీల ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

ప్రభుత్వం అనుమతి ఇచ్చి బదిలీల ప్రక్రియకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే, ఏళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులకు ఊరట లభించడంతో పాటు శాఖలో పరిపాలనా వ్యవస్థ కూడా మరింత చురుగ్గా మారే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# నకిలీ వైద్య కేంద్రంపై టీజీఎంసీ కొరడా!

- అర్హత లేకుండానే అల్లోపతి వైద్యం.. కొలనుపల్లిలో తనిఖీలు
- ఆధారాల సేకరణ.. క్రిమినల్ కేసు
- నమోదుకు రంగం సిద్ధం
- స్టెరాయిడ్స్, యాంటీబయాటిక్స్ విచ్చలవిడి వినియోగంపై ఆందోళన
- ప్రజారోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక





**వరంగల్, జోర్దార్ ప్రతినిధి:** వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) కొరడా ఝుళిపిస్తోంది. అర్హతలు లేకుండా అల్లోపతి వైద్యం చేస్తూ, అవసరమైన అనుమతులు లేకుండానే వైద్య కేంద్రాలు నిర్వహిస్తున్న వారిపై ఇకపై ఉపేక్షించేది లేదని స్పష్టం చేసింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొలనుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఓ వైద్య కేంద్రంపై నవంబర్ 10న టీజీఎంసీ సభ్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పలు ఆధారాలను సేకరించారు.

**వైద్య అర్హతలు లేకుండానే చికిత్సలు!**

టీజీఎంసీకి అందిన ఫిర్యాదు ప్రకారం మాచర్ల సుధాకర్ అనే వ్యక్తి ఇంటర్మీడియట్‌లోనే చదువు నిలిపివేసి, ఎలాంటి గుర్తింపు పొందిన వైద్య విద్యార్హత లేకుండానే అల్లోపతి వైద్యం చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం అవసరమైన అనుమతులు పొందకుండా, ఆసుపత్రి తరహాలో పడకలు ఏర్పాటు చేసి రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించినట్లు టీజీఎంసీ వెల్లడించింది.

**మందుల మోతాదులపై ఆందోళన**

రోగులకు అధిక మోతాదులో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, నొప్పి నివారణ మందులు వినియోగిస్తున్నట్లు తనిఖీల సందర్భంగా గుర్తించిన అంశాలను కౌన్సిల్ తీవ్రంగా పరిగణించింది. వైద్య పరిజ్ఞానం, సరైన వ్యాధి నిర్ధారణ లేకుండా ఇలాంటి మందులు వినియోగించడం వల్ల రోగులకు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించింది. స్టెరాయిడ్స్ అధికంగా వాడితే రక్తంలో చక్కెర స్థాయిలు, రక్తపోటు పెరగడం, రోగనిరోధక శక్తి తగ్గడం, ఎముకలు బలహీనపడటం వంటి సమస్యలు ఎదురుకావచ్చు. యాంటీబయాటిక్స్ దుర్వినియోగంతో భవిష్యత్తులో సాధారణ ఇన్ఫెక్షన్లకు సైతం మందులు పని చేయని పరిస్థితి ఏర్పడవచ్చు. నొప్పి నివారణ మందులను విచ్చలవిడిగా వినియోగిస్తే మూత్రపిండాలు దెబ్బతినడం, కడుపులో రక్తస్రావం, గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**క్రిమినల్ కేసుకు టీజీఎంసీ చర్యలు**

ఈ తనిఖీల్లో టీజీఎంసీ సభ్యుడు డాక్టర్ వి. నరేష్ కుమార్, కో-ఆప్ట్ సభ్యుడు డాక్టర్ కె. వెంకటస్వామి పాల్గొన్నారు. సంబంధిత వైద్య కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవలకు సంబంధించిన ఆధారాలను సేకరించారు. అర్హత లేకుండా అల్లోపతి వైద్యం చేయడం, అనుమతులు లేకుండా వైద్య కేంద్రాన్ని నిర్వహించడం వంటి ఉల్లంఘనలపై తెలంగాణ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22 ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేసేందుకు కౌన్సిల్ చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించింది.

**గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అమాయకత్వాన్ని, వైద్య సేవల కొరతను ఆసరాగా చేసుకుని అర్హత లేని వ్యక్తులు వైద్యం పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తుండటంపై టీజీఎంసీ ఆందోళన వ్యక్తం చేసింది. కేవలం ఆర్ఎంపీ, డాక్టర్, క్లినిక్ అనే బోర్డులు ఏర్పాటు చేసుకున్నంత మాత్రాన వారు గుర్తింపు పొందిన వైద్యులు కాలేరని స్పష్టం చేసింది. వైద్యం చేయించుకునే ముందు వైద్యుని విద్యార్హతలు, మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా పరిశీలించాలని సూచించింది. అర్హత కలిగిన వైద్యుల సలహా లేకుండా ఇంజెక్షన్లు, సెలైన్లు, యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ తీసుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

**నకిలీ వైద్యులపై ఫిర్యాదు చేయండి**

రాష్ట్రవ్యాప్తంగా నకిలీ వైద్యులు, అనధికార వైద్య కేంద్రాలపై నిరంతర తనిఖీలు నిర్వహిస్తామని టీజీఎంసీ స్పష్టం చేసింది. అర్హత లేకుండా అల్లోపతి వైద్యం చేస్తున్న వ్యక్తుల వివరాలు, వారి గ్రామం, వైద్య కేంద్రం చిరునామా, అందుబాటులో ఉన్న ఆధారాలను ప్రజలు నిర్భయంగా కౌన్సిల్‌కు తెలియజేయాలని కోరింది.

**ఫిర్యాదుల వాట్సాప్ నంబర్: 9154382727**

ప్రజారోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని, వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే అక్రమ కార్యకలాపాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ హెచ్చరించింది.

# ఇల్లంతకుంటలో నేడు ఉచిత ఏఐ శిక్షణ కేంద్రం ప్రారంభం

- గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఉచిత శిక్షణ
- యప్‌టీవీ, టురిటో వ్యవస్థాపకుడు పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు
- ప్రారంభోత్సవానికి మీడియా మిత్రులకు ఆహ్వానం

**ఇల్లంతకుంట జోర్దార్ ప్రతినిధి:** గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయాలనే లక్ష్యంతో కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంటలో ఉచిత కృత్రిమ మేధస్సు (ఏఐ) శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ కేంద్రం ప్రారంభోత్సవం నవంబర్ 11, బుధవారం ఉదయం 10:50 గంటలకు నిర్వహించనున్నారు. యప్‌టీవీ, టురిటో సంస్థల వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ఆహ్వానకర్తగా వ్యవహరిస్తున్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఏఐ సాంకేతికత కీలకంగా మారుతున్న నేపథ్యంలో గ్రామీణ యువతకు సైతం ఈ పరిజ్ఞానంపై అవగాహన, నైపుణ్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం విశేషం.

**గ్రామీణ యువతకు కొత్త అవకాశాలు**

ఏఐ సాంకేతికతపై శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మార్గం సుగమం కానుంది. ఆధునిక సాంకేతిక విద్య పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మీడియా మిత్రులకు ఆహ్వానం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రంట్ మీడియా మిత్రులు హాజరై విస్తృత స్థాయిలో వార్తా కవరేజీ అందించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. గ్రామీణ యువత భవిష్యత్తుకు ఉపయోగపడే ఈ వినూత్న ప్రయత్నాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

# రైతు వేదిక వీసి కొను'గోల్‌మాల్'...?

- 8 కోట్ల రూపాయలకు లెక్కలు చూపని వైనం..!!
- 'జోర్దార్' కు స్పందించని వ్యవసాయ కమిషనర్ కార్యాలయం


**( జోర్దార్ అగ్రికల్చర్ బ్యూరో చీఫ్ )** రాష్ట్రంలోని 1,600 రైతు వేదికల్లో ఎజ యూనిట్ల కొనుగోళ్లలో భారీ అవకతవకలు వెలుగుచూశాయి. ఒక్కో యూనిట్‌కు ప్రభుత్వం రూ.3.70 లక్షలు మంజూరు చేయగా, వెండర్ రూ.3,17,539 కే ఇన్వాయిస్ ఇచ్చారు. యూనిట్‌కు మిగిలిన రూ.52 వేల చొప్పున మొత్తం రూ.8.40 కోట్ల నిధుల లెక్క గల్లంతైంది. పోర్టల్‌లో పూర్తి బడ్జెట్ నమోదు చేయాలంటూ క్షేత్ర సిబ్బందిపై ఒత్తిళ్లు వస్తున్నాయి. ఈ బాగోతంపై జోర్దార్ వ్యవసాయ కమిషనరేట్‌ను సంప్రదించగా అధికారులు అందుబాటులోకి రాలేదు.

**బడ్జెట్ లెక్కల్లో రూ.8.40 కోట్ల గల్లంతు**

రైతులకు నిపుణుల సలహాలు అందించేందుకు మూడు విడతల్లో దాదాపు 1,600 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ (ఎజ) యూనిట్ల ఏర్పాటును ప్రభుత్వం చేపట్టింది. స్టేట్ లెవల్ సాంక్షన్ కమిటీ (SLSC) నిబంధనల ప్రకారం ఒక్కో యూనిట్‌కు రూ.3,70,000 నిధులను పరిపాలనాపరంగా ఆమోదించారు. క్షేత్రస్థాయికి అందిన ప్రైవేట్ వెండర్ ఇన్వాయిస్ బిల్లు పరిశీలిస్తే ఒక్కో యూనిట్‌కు పన్నులతో కలిపి రూ.3,17,539 మాత్రమే నమోదైంది. ఒక్కో యూనిట్‌కు మిగిలిన రూ.52,461 చొప్పున 1,600 రైతు వేదికలకు కలిపి మొత్తం రూ.8,39,37,600 (సుమారు రూ.8.40 కోట్లు) నిధుల లెక్కల్లో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ భారీ మొత్తాన్ని టెండర్ ఆదాగా ప్రభుత్వ ఖజానాకు జమ చేశారా లేక ఇతర మార్గాల్లో దారి మళ్లించారా అనే పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది.

**క్షేత్రస్థాయి సిబ్బందిపై మౌఖిక ఒత్తిళ్లు**

చేతిలో ఉన్న ఇన్వాయిస్ బిల్లు రూ.3.17 లక్షలకే పరిమితమై ఉండగా, కృషి మ్యాపర్ యాప్‌లో మాత్రం పూర్తి మంజూరు మొత్తం రూ.3,70,000 ఎంట్రీ చేయాలని ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేస్తుండటం వివాదాస్పదంగా మారింది. భవిష్యత్తులో స్థానిక నిధుల ఆడిట్ లేదా ఏజీ తనిఖీలు జరిగితే తాము బాధ్యులం అవుతామని క్షేత్రస్థాయి వ్యవసాయ విస్తరణ అధికారులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు అమర్చిన కొద్ది రోజులకే డిస్‌ప్లేలు, సాఫ్ట్‌వేర్ మొరాయిస్తుండగా, కంపెనీ ప్రతినిధులు సర్వీస్ ఇవ్వడం మానేశారు. మరమ్మతుల కోసం పరికరాలను సొంత ఖర్చులతో జిల్లా కేంద్రాలకు తీసుకురావాలని అధికారులు ఆదేశిస్తుండటంతో సిబ్బందిపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది.



NO.LR.NO.TSTS/IIP/VCSETUP/2023
04/TSTS/IIP/VCSETUP/2023,Dated:18.05.2024

| QTY | UOM | UNIT RATE (Rs.) | TRANSIT AMOUNT (Rs.) |
|---|---|---|---|
| 1 | EA | 41,666.94 | 41,666.94 |
| 1 | EA | 54,879.69 | 54,879.69 |
| 1 | EA | 78,511.86 | 78,511.86 |
| 2<br>1 | EA<br>EA | 17,839.83 | 35,679.66 |
| 1<br>1<br>1 | EA<br>EA<br>EA | 15,668.64 | 15,668.64 |
| 1 | EA | 29,027.11 | 29,027.11 |
| 1 | EA | 9,016.10 | 9,016.10 |
| | | TOTAL | 264,450.00 |
| GST | CGST | 9% | 18,861.32 |
| | SGST | 9% | 18,861.32 |
| | SGST | 14% | 7,683.15 |
| | SGST | 14% | 7,683.15 |
| | GST Total | | 53,088.94 |
| | Round Off | | |
| | | TOTAL | 317,539.00 |

FOR PSR IT SERVICES PVT LTD

**అందుబాటులోకి రాని వ్యవసాయ కమిషనర్ కార్యాలయం**

ఈ నిధుల వ్యత్యాసం, పోర్టల్ ఎంట్రీలపై వస్తున్న మౌఖిక ఒత్తిళ్లు, క్షేత్రస్థాయి సర్వీసింగ్ వైఫల్యాలపై జోర్దార్ ప్రతినిధి వ్యవసాయ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి విచారణ కోసం సంప్రదించగా ఉన్నతాధికారులు అందుబాటులోకి రాలేదు. అధికారికంగా స్పందించి వివరణ ఇచ్చేందుకు సైతం ఎవరూ ముందుకు రాకపోవడం గమనార్హం. ప్రజాధనం చేతులు మారిన ఈ వ్యవహారంలో ఉన్నతాధికారులు మిన్నకుండిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని, తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఈ బిల్లల విషయంలో స్పష్టత కోసం జోర్దార్ ప్రతినిధి స్పందన కోసం ప్రయత్నించకగా వ్యవసాయ కమీషనర్ అధికారులు అందుబాటులోకి రాలేదు...

# విజయ డెయిరీ ఆస్తులు ఏమయ్యాయి?

## కరీంనగర్ డెయిరీగా ఎలా మారింది?

- ఐదు దశాబ్దాల సంస్థలో భారీ అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు
- రైతుల కష్టార్జిత ఆస్తులపై బడా నేతల పెత్తనమా?
- సీబీఐ, ఏసీబీ, విజిలెన్స్‌తో సమగ్ర విచారణ జరిపించాలి
- ఆస్తులను దుర్వినియోగం చేసిన వారిని శిక్షించాలి..




**కరీంనగర్, జోర్దార్ ప్రతినిధి:** వేలాది మంది పాడి రైతుల చెమట చుక్కలతో అభివృద్ధి చెందిన విజయ డెయిరీ కరీంనగర్ డెయిరీగా ఎలా మారింది? ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రారంభమైన సంస్థ ఆస్తుల పరిస్థితి ఏమిటి? సంస్థ పేరు మారిన క్రమంలో చోటుచేసుకున్న పరిణామాల వెనుక అసలు వాస్తవాలేమిటి? అనే ప్రశ్నలు ఇప్పుడు కరీంనగర్‌లో చర్చనీయాంశంగా మారాయి. డెయిరీ ఆస్తుల వ్యవహారంలో భారీ అక్రమాలు జరిగాయంటూ ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తోంది.

1971 అక్టోబర్ 16న అప్పటి ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు, వ్యవసాయ శాఖ మంత్రి జె. చొక్కారావు కృషితో రోజుకు 12 వేల లీటర్ల సామర్థ్యంతో ప్రభుత్వ ఆధ్వర్యంలో కరీంనగర్ డెయిరీ ప్రారంభమైంది. తొలినాళ్లలో విజయ బ్రాండ్ పేరుతో పాల ఉత్పత్తులు విక్రయించిన ఈ సంస్థ, కాలక్రమంలో సహకార సంస్థగా, అనంతరం 2012 జూన్ 1న కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌గా రూపాంతరం చెందింది. విజయ బ్రాండ్ స్థానంలో నంది చిహ్నంతో ఉత్పత్తులు మార్కెట్లోకి వచ్చాయి.

**పేరు మారింది.. ఆస్తుల సంగతేంటి?**

సంస్థ రూపాంతరం చెందిన క్రమంలో భూములు, భవనాలు, యంత్రాలు, ఇతర ఆస్తుల యాజమాన్య హక్కులు ఏ విధంగా మారాయి? ప్రభుత్వ భూములు, రైతుల కష్టార్జితంతో ఏర్పడిన ఆస్తుల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత పాటించారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాలని నేతలు కోరుతున్నారు. సంస్థ ఆస్తుల విషయంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**బడా నేతల పాత్రపై అనుమానాలు!**

డెయిరీ నిర్వహణ, పాల కొనుగోలు ధరలు, రైతులకు అందాల్సిన ప్రయోజనాలపై గతంలోనూ రాజకీయ వివాదాలు చెలరేగాయి. 2014లో అప్పటి కరీంనగర్ ఎంపీ, ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం డెయిరీ నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తిన విషయాన్ని ఏఐఎఫ్‌బీ నేతలు ప్రస్తావిస్తున్నారు. సంస్థ పేరు, చట్టపరమైన స్వరూపం మారిన సమయంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ద్వారా లబ్ధి పొందినవారు ఎవరు? అనే అంశాలను ప్రభుత్వం బయటపెట్టాలని కోరుతున్నారు.

**సీబీఐ, ఏసీబీ విచారణకు డిమాండ్**

విజయ డెయిరీ ప్రారంభం నుంచి నేటి వరకు జరిగిన ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల బదిలీలు, ప్రభుత్వ భూములు, భవనాల వివరాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తోంది. అదే సమయంలో ఏసీబీ, విజిలెన్స్ అధికారులతో తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడినట్లు తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతోంది.

**రైతుల ఆస్తులకు రక్షణ కల్పించాలి**

వేలాది మంది పాడి రైతుల శ్రమతో అభివృద్ధి చెందిన సంస్థ ఆస్తులను ప్రభుత్వం తక్షణమే పరిశీలించి, చట్టబద్ధంగా స్వాధీనం చేసుకునే అంశాన్ని పరిశీలించాలని కోరుతున్నారు.

సంస్థ లాభాలు రైతులకే దక్కేలా పారదర్శక విధానం అమలు చేయాలని, రైతుల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

విజయ డెయిరీ నుంచి కరీంనగర్ డెయిరీగా మారిన పరిణామాలపై ప్రభుత్వం మౌనం వీడి వాస్తవాలను వెల్లడించాలని,

ఆరోపణలపై నిష్పక్ష పాత విచారణ జరిపించి రైతులకు న్యాయం చేయాలని స్పష్టం చేసింది.

# హైదరాబాద్ ఎమ్మెల్సీ రేసులో డాక్టర్ ఐజాక్ న్యూటన్!

- జనసేన అభ్యర్థిత్వ పరిశీలనలో యువ వైద్యుడి పేరు
- బీసీ సామాజిక వర్గం.. వైద్య, విద్యార్థి సంఘాల నాయకత్వ అనుభవం కీలకం
- అధిష్ఠానం నిర్ణయంపై ఉత్కంఠ



**హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి:** హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ అభ్యర్థి ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసేందుకు యువ వైద్యుడు డాక్టర్ జె. ఐజాక్ న్యూటన్ పేరు పరిశీలనలో ఉన్నట్లు జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకత్వం వెల్లడించింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ పరిశీలిస్తున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

**వైద్య రంగంలో ప్రత్యేక గుర్తింపు.. జూడాల నాయకుడిగా ప్రస్థానం**

ఉస్మానియా మెడికల్ కాలేజీలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో ఎండీ పూర్తి చేసిన డాక్టర్ ఐజాక్ న్యూటన్ వైద్య విద్యార్థుల నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా 2024లో, అధ్యక్షుడిగా 2025 ప్యానెల్‌లో బాధ్యతలు నిర్వహించారు. జూనియర్ వైద్యులు, వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చురుకుగా పనిచేశారు వైద్యుల వేతనాలు, స్టైపెండ్ పెంపు, వైద్య విద్యలో ప్రమాణాల మెరుగుదల, ఉద్యోగ అవకాశాలు, వైద్యుల సంక్షేమం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై తన గళాన్ని వినిపించారు. వైద్య రంగంపై అవగాహనతో పాటు యువత సమస్యలపై పోరాట అనుభవం ఆయనకు అదనపు బలంగా మారనున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

**బీసీ సమీకరణాలకు ప్రాధాన్యత?**

పట్టభద్రుల నియోజకవర్గంలో విద్యావంతులు, ఉద్యోగులు, యువత ఓటర్లు కీలకంగా ఉండటంతో అభ్యర్థి ఎంపికలో సామాజిక సమీకరణాలతో పాటు విద్యార్హత, ప్రజా సమస్యలపై అవగాహన, నాయకత్వ అనుభవాలను జనసేన నాయకత్వం పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన యువ వైద్యుడిగా డాక్టర్ ఐజాక్ న్యూటన్ పేరు తెరపైకి రావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

**అధిష్ఠానం నిర్ణయంపై ఉత్కంఠ**

అభ్యర్థిత్వంపై పార్టీ రాష్ట్ర నాయకత్వం అధిష్ఠానంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. తుది ఆమోదం లభించిన అనంతరం అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. అయితే అభ్యర్థిత్వం ఇంకా ఖరారు కాలేదు. జనసేన అధిష్ఠానం తీసుకోబోయే నిర్ణయంపై రాజకీయ వర్గాలతో పాటు పట్టభద్రుల్లోనూ ఆసక్తి నెలకొంది.

# గ్రేడ్--1 ఏఈఓ పోస్టులకు మోక్షమెప్పుడు?

- కొత్త పని వచ్చిన ప్రతిసారీ ఏర గా ఏఈవో కు గ్రేడ్ 1..?
- దశాబ్దానికి పైగా ముందుకు కదలని ఫైల్..
- ఖాళీలు కళ్లముందే ఉన్నా పదోన్నతులపై మౌనం...
- ప్రజా ప్రభుత్వం లో నైనా న్యాయం జరుగుతుందా
- తుమ్మల జరా దేకో....

**(జోర్దార్ హైదరాబాద్ అగ్రికల్చర్ బ్యూరో ఛీఫ్)** గతం లో డిసిఎస్ పంటల నమోదు ని వ్యతిరేకంగా ఉద్యమించిన సందర్భంలో కూడా కొంత మంది ఆశ వాహులకి ఊరించి ఉద్యమాన్ని విచ్చిన్నం చేయడంలో సఫలీకృతం అయ్యాడు అప్పటి ఓ యాప్ ల అధికారి.

**హైదరాబాద్:** రైతుల వద్దకు ప్రభుత్వ వ్యవసాయ పథకాలను తీసుకెళ్లే క్షేత్రస్థాయి సిబ్బందిపై కొత్త బాధ్యతలు మోపుతున్న వ్యవసాయ శాఖ.. అదే సిబ్బంది పదోన్నతుల విషయంలో మాత్రం ఎందుకు నత్తనడకన సాగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రేడ్--2 వ్యవసాయ విస్తరణ అధికారులకు (రూజూ) సీనియారిటీ ఆధారంగా లభించే గ్రేడ్--1 ఏఈఓ పోస్టుల భర్తీకి సంబంధించిన ఫైల్ దశాబ్ద కాలంగా ముందుకు కదలడం లేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వం మారినా.. అధికారులు మారినా..** ఏఈఓల సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ రంగంలో కొత్త పథకాలు, కొత్త కార్యక్రమాలు, కొత్త లక్ష్యాలు ప్రకటించిన ప్రతిసారీ వాటి అమలుకు మాత్రం ఏఈఓల సేవలను విస్తృతంగా వినియోగించుకుంటున్నారని, కానీ వారి పదోన్నతులు, సర్వీస్ సమస్యల పరిష్కారం విషయానికి వచ్చేసరికి ఫైళ్లు మాత్రం కదలడం లేదని విమర్శిస్తున్నారు.

**దశాబ్దంగా ఫైల్‌కు బ్రేకులు?**

గ్రేడ్--1 ఏఈఓ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలపై దశాబ్ద కాలంగా స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం వెనుక కారణమేంటన్నది ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. అర్హత కలిగిన గ్రేడ్--2 ఏఈఓలు సీనియారిటీ ఆధారంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తుంటే.. ఏటా ఏర్పడుతున్న ఖాళీలను కూడా భర్తీ చేయకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

"కొత్త పోస్టులు మంజూరు చేయకపోయినా పర్వాలేదు.. ఇప్పటికే ఉన్న ఖాళీలను అయినా గ్రేడ్--2 ఏఈఓలతో భర్తీ చేయండి" అంటూ పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోయిందని ఉద్యోగులు వాపోతున్నారు.

ఖాళీలు ఉన్నాయి.. అర్హులైన సిబ్బంది ఉన్నారు.. సీనియారిటీ జాబితా ఉంది.. అయినా పదోన్నతులు ఎందుకు లేవు? అన్న ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**కొత్త పని వచ్చిన ప్రతిసారీ ఏఈఓలే ఎందుకు?**

వ్యవసాయ శాఖలో కొత్త కార్యక్రమం ప్రారంభమైనా.. కొత్త బాధ్యతలు అప్పగించినా.. క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ముందుగా గుర్తొచ్చేది ఏఈఓలేనని ఉద్యోగులు చెబుతున్నారు.

పంటల నమోదు నుంచి ప్రభుత్వ పథకాల అమలు వరకు.. రైతులకు సమాచారం అందించడం నుంచి క్షేత్రస్థాయి పర్యవేక్షణ వరకు అనేక బాధ్యతలను ఏఈఓలపై మోపుతున్నారని పేర్కొంటున్నారు. "కొత్త పని వచ్చిన ప్రతిసారీ ఏఈఓలను ముందుకు తెచ్చి పని చేయించుకోవడమే అధికారులకు తెలుసు. కానీ అదే ఏఈఓలకు పదోన్నతి కల్పించాల్సి వస్తే మాత్రం ఫైల్ ఎందుకు కనిపించదు?" అని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. పని మాత్రం పెంచుతూ.. బాధ్యతలు మాత్రం పెంచుతూ.. పదోన్నతులు, ఖాళీల భర్తీ వంటి సర్వీస్ అంశాలను పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని వారు నిలదీస్తున్నారు.

**మంత్రి దాకా ఫైల్ వెళ్లడం లేదా?**

గ్రేడ్--1 ఏఈఓ పోస్టుల వ్యవహారంపై మరో తీవ్ర ఆరోపణ కూడా వినిపిస్తోంది. ఫైల్‌ను వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లకుండా కమిషనర్ కార్యాలయం, సచివాలయ సెక్షన్ స్థాయిలోనే తొక్కిపెడుతున్నారనే ఆరోపణలు ఉద్యోగుల నుంచి వస్తున్నాయి.

మంత్రి స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన అంశాన్ని మంత్రి దృష్టికి వెళ్లకుండా వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉంచుతున్నారనే అనుమానాలను కొందరు ఏఈఓలు వ్యక్తం చేస్తున్నారు.

ఫైల్ ప్రస్తుతం ఎక్కడ ఉంది? ఎవరి వద్ద పెండింగ్‌లో ఉంది? ఏ కారణంతో ముందుకు వెళ్లడం లేదు? దశాబ్ద కాలంగా ఈ అంశంపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదు? అన్న ప్రశ్నలకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు సమాధానం ఇవ్వాలని ఉద్యోగులు కోరుతున్నారు.

అయితే కమిషనర్ కార్యాలయం, సచివాలయ సెక్షన్ ఉద్యోగులపై వస్తున్న ఈ ఆరోపణలను అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది. సంబంధిత అధికారులు తమ వైఖరిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**ఖాళీలు భర్తీ చేయలేరా?**

ప్రతి సంవత్సరం గ్రేడ్--1 కేడర్‌లో ఖాళీలు ఏర్పడుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. కొత్త పోస్టుల మంజూరు కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా, ఇప్పటికే ఉన్న ఖాళీలను సీనియారిటీ ప్రకారం అర్హులైన గ్రేడ్--2 ఏఈఓలతో భర్తీ చేయాలని వారు కోరుతున్నారు.

"కొత్త పోస్టులు దేవుడెరుగు.. ఉన్న ఖాళీలను అయినా భర్తీ చేయండి" అంటూ ఏఈఓలు చేస్తున్న విజ్ఞప్తులకు కూడా స్పందన లేకపోవడంపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

పదోన్నతి కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ప్రతి ఏడాది కొత్త హామీ మాత్రమే మిగులుతోందని వారు అంటున్నారు.

**మంత్రిగారి జోక్యం ఎప్పుడు?**

రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, క్షేత్రస్థాయి సేవలపై ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెబుతున్న సమయంలో.. ఆ విధానాలను అమలు చేసే సిబ్బంది సమస్యలపై మాత్రం ఎందుకీ నిర్లక్ష్యమని ఏఈఓలు ప్రశ్నిస్తున్నారు.

ఇకనైనా వ్యవసాయ మంత్రి నేరుగా జోక్యం చేసుకుని గ్రేడ్--1 ఏఈఓ పోస్టుల ఫైల్ పరిస్థితిపై సమీక్ష నిర్వహించాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఎన్ని ఖాళీలు ఉన్నాయి? వాటిలో ఎన్ని పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయవచ్చు? ఫైల్ దశాబ్ద కాలంగా ఎందుకు పెండింగ్‌లో ఉంది? ప్రస్తుతం ఏ అధికారి వద్ద ఉంది? మంత్రి స్థాయికి ఎందుకు వెళ్లలేదు? వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రైతుల కోసం పగలు రాత్రి క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఈఓల పదోన్నతుల ఫైల్ మాత్రం అధికారుల టేబుళ్ల మధ్యే తిరుగుతుండటంపై ప్రభుత్వం ఇకనైనా స్పందించాల్సిన సమయం వచ్చింది.

కొత్త పోస్టుల సంగతి తర్వాత.. ముందుగా ఉన్న ఖాళీలను భర్తీ చేసి, సీనియారిటీ ప్రకారం అర్హులైన గ్రేడ్--2 ఏఈఓలకు గ్రేడ్--1 పదోన్నతులు కల్పిస్తారా? లేక మరోసారి ఫైల్‌కు బ్రేకులు వేస్తారా? అన్నదే ఇప్పుడు ఏఈఓల్లో ప్రధాన ప్రశ్నగా మారింది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# అభిమానులకు నిరాశ.. టాస్ తర్వాత రద్దయిన మూడో వన్డే!




భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో మూడో మ్యాచ్ అభిమానులకు నిరాశ మిగిల్చింది. మ్యాచ్ నిర్వహించేందుకు అంపైర్లు చాలాసేపు మైదాన పరిస్థితులను పరిశీలించారు. వర్షం తగ్గుతుందేమోనని ఎదురుచూసినా, ఆట ప్రారంభించేందుకు అనుకూల పరిస్థితులు కనిపించలేదు. దీంతో ఇరు జట్ల కెప్టెన్ల వద్దకు వెళ్లిన అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా తెలియజేశారు.

మ్యాచ్ రద్దు నిర్ణయం వెలువడిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేసుకుంటూ మైదానం వీడారు. మరోవైపు గ్రౌండ్స్‌మెన్ వర్షం నీటిని తొలగించేందుకు ఉపయోగించిన మాప్ స్టిక్స్‌తో సరదాగా గడుపుతూ కనిపించారు.చివరి వరకు ఎదురుచూసినా ఫలితం లేదుగా..!మ్యాచ్ సమయంలో వర్షం కొద్దిసేపు తగ్గడంతో ఆట ప్రారంభమవుతుందనే ఆశలు కలిగాయి. అయితే ఆ ఆశలు ఎక్కువసేపు నిలవలేదు. వర్షం మళ్లీ అడ్డుపడటంతో మైదానం ఆటకు సిద్ధం కాలేదు. చివరకు అంపైర్లు పరిస్థితిని అంచనా వేసి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్‌దే సిరీస్.. న్యూజిలాండ్‌కు మరో అవకాశం..!

మూడో వన్డే రద్దు కావడంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంతో కొనసాగుతోంది. ఈ ఫలితంతో న్యూజిలాండ్ ఇక సిరీస్‌ను కోల్పోయే అవకాశం లేదు. అయితే మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తే సిరీస్‌ను 2-2తో సమం చేసే అవకాశం ఉంటుంది. మరోవైపు భారత్ మిగిలిన మ్యాచ్‌ల్లో ఒకటి గెలిచినా సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది.ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో విజయాలు సాధించిన టీమిండియా సిరీస్‌పై పట్టు సాధించింది. మూడో మ్యాచ్ రద్దు కావడంతో రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్‌దే అభిమానులు మరో పోరును చూడలేకపోయారు. ఇప్పుడు అందరి దృష్టి తదుపరి వన్డేపై పడింది. న్యూజిలాండ్ సిరీస్‌ను సమం చేస్తుందా? లేక భారత్ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంటుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

# ఉద్యోగం పోయిందా? నో టెన్షన్.. ఎప్పటికీ డిమాండ్ ఉండే 8 వ్యాపారాలు



ఒకప్పుడు ఉద్యోగం అంటే జీవితం స్థిరపడిపోయినట్లే. కానీ నేటి ఆర్థిక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) ప్రభావం ఉద్యోగాలపై పడుతోంది, ద్రవ్యోల్బణం పెరుగుతున్నా జీతాలు మాత్రం పెరగడం లేదు. ఇలాంటి తరుణంలో కేవలం ఒకే ఒక ఆదాయ వనరుపై ఆధారపడటం అత్యంత ప్రమాదకరమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. రేపు ఏం జరుగుతుందో మనం నియంత్రించలేకపోవచ్చు. కానీ ఎలాంటి పరిస్థితులు వచ్చినా డిమాండ్ ఉండే పనులను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం.ప్రపంచం మారుతున్నా, టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నా కొన్ని మౌలిక అవసరాలు మాత్రం ఎప్పటికీ మారవు. ఆహారం, దుస్తులు, ఆరోగ్యం, విద్య వంటివి ఏ ూ× వచ్చినా, ఆర్థిక సంక్షోభం వచ్చినా, లాక్‌డౌన్‌లు వచ్చినా ప్రజలకు తప్పనిసరి. సరిగ్గా ఇలాంటి అవసరాల చుట్టూనే సక్సెస్ అయ్యే వ్యాపారాలను నిర్మించుకోవాలి. అయితే చాలా మంది వ్యాపారాన్ని కూడా ఒక ఉద్యోగం లాగే భావిస్తుంటారు. దీన్ని నివారించడానికి ట్రిప్ టెస్ట్ అనే ఒక పరీక్షను పరిగణనలోకి తీసుకోవాలి.ట్రిప్ టెస్ట్ అంటే ఏమిటి?మీకు ఒక వ్యాపారం ఉందనుకుందాం. మీరు రెండు వారాల పాటు పని చేయకుండా వెకేషన్‌కు వెళ్లారు. మీ ఫోన్, ల్యాప్‌టాప్ స్విచ్ఛాఫ్ చేసి, ఎవరికీ తెలియకుండా విశ్రాంతి తీసుకున్నారు. రెండు వారాల తర్వాత తిరిగి వచ్చి మీ బ్యాంక్ ఖాతాను తనిఖీ చేసినప్పుడు, మీకు డబ్బు వచ్చి ఉంటే అది నిజమైన వ్యాపారం. ఒకవేళ రాకపోతే, అది కేవలం మీరు స్వయంగా సృష్టించుకున్న ఒక ఉద్యోగం మాత్రమే. ఒక మొబైల్ రిపేర్ మెకానిక్ లేదా ట్యూషన్ టీచర్ రెండు వారాలు పని చేయకపోతే వారి ఆదాయం ఆగిపోతుంది. అంటే వారు ఒక సిస్టమ్‌ను నిర్మించకుండా, తమకు తామే ఒక ఉద్యోగాన్ని సృష్టించుకున్నారు. నిజమైన వ్యాపారం అంటే మీరు ఉన్నా లేకపోయినా ఒక పక్కా సిస్టమ్ పనిచేస్తూ, మీకు నిరంతరం ఆదాయాన్ని అందిస్తూ ఉండాలి. ఈ టెస్ట్‌ను పాస్ చేసే 8 వ్యాపార ఆలోచనలను ఇప్పుడు చూద్దాం.సాధారణ టిఫిన్ సర్వీస్ లా కాకుండా, క్లౌడ్ కిచెన్‌లు సిస్టమ్ ఆధారితమైనవి. మీరు వంట చేయరు, మీ చెఫ్ చేస్తారు. డెలివరీ భాగస్వాములు ఆహారాన్ని వినియోగదారులకు చేరవేస్తారు. ఒకే కిచెన్ సెటప్‌తో స్విగ్గీ, జొమాటో వంటి ప్లాట్‌ఫామ్‌లలో బహుళ బ్రాండ్‌లను నడపవచ్చు (ఉదాహరణకు, బిర్యానీ, మోమోస్, సలాడ్‌లు). మూడు నుండి ఐదు లక్షల పెట్టుబడితో చిన్న కిచెన్, ఇద్దరు చెఫ్‌లు, ప్యాకేజింగ్ సామగ్రితో దీన్ని ప్రారంభించవచ్చు. రెబెల్ ఫుడ్స్ (ఫాసోస్, బెహ్రూజ్ బిర్యానీ) వంటి కంపెనీలు ఈ మోడల్‌తో వేల కోట్ల విలువైన సంస్థలుగా ఎదిగాయి.ప్రతి ఇల్లు, ఆఫీస్, షాప్, హాస్పిటల్స్‌లో ఏసీలు సర్వసాధారణం. ఏసీల అమ్మకాలు పెరుగుతున్న కొద్దీ వాటి నిర్వహణ, సర్వీసింగ్ అవసరం కూడా పెరుగుతుంది. ఒక ఏసీకి సంవత్సరానికి కనీసం రెండుసార్లు సర్వీసింగ్ అవసరం. కేవలం రిపేర్లు కాకుండా, యాన్యువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులు (ూవీజ) తీసుకోవడం ద్వారా నిరంతర ఆదాయాన్ని పొందవచ్చు. ఒక 200 మంది ూవీజ కస్టమర్ల నుండి సంవత్సరానికి సుమారు రూ.8 లక్షలు సంపాదించవచ్చు. చిన్న షాప్, ఇద్దరు ముగ్గురు టెక్నీషియన్లు, బేసిక్ టూల్ కిట్‌తో దీన్ని ప్రారంభించవచ్చు.

# కోహ్లీతో మాట్లాడిన తర్వాతే రిటైర్మెంట్ నిర్ణయం.. కేన్ మామా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



అంతర్జాతీయ క్రికెట్‌లో తమదైన ముద్ర వేసిన ఇద్దరు దిగ్గజాలు విరాట్ కోహ్లీ కేన్ విలియమ్సన్ . మైదానంలో ప్రత్యర్థులుగా తలపడినప్పటికీ వ్యక్తిగతంగా వీరిద్దరి మధ్య మంచి స్నేహం ఉంది. తాజాగా తన అంతర్జాతీయ క్రికెట్ రిటైర్మెంట్ నిర్ణయం వెనుక కోహ్లీతో జరిగిన సంభాషణ కీలకంగా మారిందని న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ వెల్లడించాడు. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకునే ముందు కోహ్లీతో మాట్లాడినట్లు తెలిపాడు.

రిటైర్మెంట్‌కు ముందు కోహ్లీతో ప్రత్యేక సంభాషణ..!

'బిట్వీన్ ది టూ బీర్స్' పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన విలియమ్సన్.. తనకు నమ్మకమైన వ్యక్తులతో రిటైర్మెంట్ గురించి చర్చించినట్లు చెప్పాడు. ఈ క్రమంలో ప్రకటన చేయడానికి ఒక రోజు ముందు విరాట్ కోహ్లీతో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించాడు.కోహ్లీతో జరిగిన సంభాషణ తనకు అద్దంలో చూసుకున్న అనుభూతిని కలిగించిందని పేర్కొన్నాడు. ఇన్నేళ్ల క్రికెట్ ప్రయాణంలో ఎదుర్కొన్న అనుభవాలు, వ్యక్తిగత భావాలు, కెప్టెన్సీ బాధ్యతల గురించి ఇద్దరూ చర్చించుకున్నట్లు వివరించాడు. ఆ సంభాషణ తర్వాత తన భార్య హోటల్ గదిలోకి వచ్చినప్పుడు.. ఇక రిటైర్మెంట్ ప్రకటించాల్సిన సమయం వచ్చిందని చెప్పినట్లు విలియమ్సన్ గుర్తుచేసుకున్నాడు.

మా ఇద్దరి జీవిత పయాణం ఒకేలా సాగింది..!

విరాట్ కోహ్లీతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేన్ తెలిపాడు. ఇద్దరూ దాదాపు ఒకే కాలంలో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదిగారని, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టారని చెప్పాడు. అంతేకాకుండా ఇద్దరికీ ఒకే సమయంలో పిల్లలు కలగడం వంటి వ్యక్తిగత అనుభవాలు కూడా ఉన్నాయని వెల్లడించాడు.తన జట్టులోని ఆటగాళ్లతోనూ కొన్ని విషయాలు పంచుకోవచ్చని, కానీ తనలాంటి పరిస్థితులను ఇన్నేళ్లపాటు అనుభవించిన వ్యక్తితో మాట్లాడటం ప్రత్యేకమని పేర్కొన్నాడు. కోహ్లీతో ఎలాంటి సంకోచం లేకుండా తన మనసులోని భావాలను పంచుకోగలిగానని వివరించాడు.10 వేల టెస్ట్ పరుగుల లక్ష్యం కోసం ఆడలేదు..!తన టెస్ట్ కెరీర్‌లో 10 వేల పరుగుల మైలురాయిని అందుకోవాలనే వ్యక్తిగత లక్ష్యం ఎప్పుడూ లేదని విలియమ్సన్ స్పష్టం చేశాడు. ఆ సంఖ్య కోసం క్రికెట్ ఆడలేదని తెలిపాడు. తన దృష్టిలో విజయవంతమైన కెరీర్ అంటే కేవలం పరుగులు, సెంచరీలు, బ్యాటింగ్ సగటులు మాత్రమే కాదని అభిప్రాయపడ్డాడు.ఒక దశలో ఆటపై ఉన్న సహజమైన ఆసక్తి తగ్గి, ఇతరుల కోసం లేదా రికార్డుల కోసం ఆడుతున్నామనే భావన కలిగితే ఆ విషయాన్ని గుర్తించాలని కోహ్లీతో జరిగిన చర్చ తనకు స్పష్టం చేసిందని తెలిపాడు.కోహ్లీ కంటే ఎక్కువ టెస్ట్ పరుగులు చేసిన విలియమ్సన్..!కేన్ విలియమ్సన్ తన టెస్ట్ కెరీర్‌లో 9,515 పరుగులు సాధించాడు. విరాట్ కోహ్లీ 9,230 పరుగులు చేశాడు. ఇక వన్డేల్లో విలియమ్సన్ ఖాతాలో 7,256 పరుగులు ఉన్నాయి. టీ20ల్లో 2,775 పరుగులు సాధించాడు.ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. గత ఏడాది ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు దిగ్గజాల మధ్య ఉన్న స్నేహం, ఒకరి అనుభవాలు మరొకరికి ఎలా ఉపయోగపడ్డాయో విలియమ్సన్ వ్యాఖ్యలు తెలియజేస్తున్నాయి.

# పీఎం కిసాన్ లబ్ధిదారులకు అలర్ట్.. రూ.2 వేలు అకౌంట్లో పడకపోతే ఇలా చేయండి.. మీ ప్రాబ్లం క్లియర్..




కేంద్ర ప్రభుత్వం గత నెలలో పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లలో జమ చేసిన విషయం తెలిసిందే. 24వ విడత నగదును అక్టోబర్ 30వ తేదీన రిలీజ్ చేసింది. గుజరాత్‌లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారుల అకౌంట్లలోకి రూ.2 వేల చొప్పున ప్రధాని మోదీ రిలీజ్ చేశారు. దీపావళికి ముందే తమ అకౌంట్లలో నగదు జమ కావడంతో రైతుల ఆనందం వ్యక్తం చేశారు. అయితే కొంతమంది ఈ డబ్బులు ఇంకా అకౌంట్లలో జమ కాలేదు. దీంతో అలాంటివారు ఆందోళన పడుతున్నారు. విడుదల చేసి 10 రోజులు దాటినా డబ్బులు అందకపోవడంతో నిరాశకు గురవుతున్నారు. కొన్ని కారణాల వల్ల నగదు నిలిచిపోవచ్చు. దీంతో కారణమేంటనేది తెలుసుకుని పరిష్కరించుకుంటే మీ సమస్య తొలగిపోతుంది. వెంటనే మీ ఖాతాలో డబ్బులు జమ అయ్యే అవకాశముంటుంది.కారణాలు ఇవే..-కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ లబ్ధిదారులకు ఈకేవైసీని తప్పనిసరి చేసింది. నిజమైన లబ్ధిదారులకే నగదు అందించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది. కేవైసీ పెండింగ్‌లో ఉంటే నగదు నిలిచిపోతాయి. దీని వల్ల మీ అకౌంట్లో జమ కావు. ఇలాంటివారు కామన్ సర్వీసెస్ సెంటర్ లేదా మీ సేవా కేంద్రాలకు వెళ్లి కేవైసీ పూర్తి చేసుకోవాలి. పీఎం కిసాన్ పోర్టల్ లేదా యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ ప్రాసెస్ పూర్తి చేయవచ్చు. మీ ఆధార్, మొబైల్, పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ ఉంటే సరిపోతుంది.-పీఎం కిసాన్ పోర్టల్‌లో ల్యాండ్ సీడింగ్ జరిగి ఉండాలి. మీ భూమి ధృవీకరణ పూర్తి కాకపోతే మీ మండలంలోని వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించండి. మీ పత్రాలను తనిఖీ చేసి పోర్టల్‌లో భూమి ధృవీకరణను అప్డేట్ చేసుకోండి-బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలి. ఒకవేళ అనుసంధానం చేయకపోతే ఎన్‌పీసీఐ మ్యాపింగ్ పెండింగ్‌లో ఉంటుంది. ఈ బ్యాంక్ శాఖను సంప్రదించి ఇది పూర్తి చేసుకోండి ఎన్‌పీసీఐ ఆప్షన్ యాక్టివ్ చేసుకోండిడబ్బులు అందకపోతే ఏం చేయాలి..?మీరు పై పనులన్నీ పూర్తి చేసిన తర్వాత కూడా డబ్బులు అందకపోతే పీఎం కిసాన్ హెల్ప్ లైన్ నెంబర్‌ను సంప్రదించండి. 011-24300606 నెంబర్ కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. లేదా పీఎం కిసాన్ గ్రీవెన్స్ ఎంక్వైరీ ఫామ్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. పీఎం రిజిస్ట్రేషన్ నెంబర్, మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ నమోదు చేయడం ద్వారా పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం గ్రీవెన్స్ పోర్టల్ ఓపెన్ చేయండి. అనంతర మీ రిజిస్ట్రేషన్ నెంబర్, క్యాప్చా ఎంటర్ చేసి గెట్ ఓటీపీపై క్లిక్ చేయండి. మీ నెంబర్‌కు వచ్చే ఓటీపీ నమోదు చేసి ఫిర్యాదు చేయండి..

# ఐపీఎల్‌లో నా రియాక్షన్స్ సహజమే.. ట్రోల్స్‌పై కావ్య మారన్ క్లారిటీ




సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్య మారన్, మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ పెళ్లి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. నవంబర్ 10, 11 తేదీల్లో గ్రీస్‌లో ఈ వేడుకలు జరగనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వివాహానికి హాజరయ్యేందుకు సూపర్ స్టార్ రజినీకాంత్, తమిళనాడు రాజకీయ నేతలు సహా పలువురు ప్రముఖులు చెన్నై నుంచి బయలుదేరినట్లు తెలుస్తోంది. మరోవైపు నవంబర్ 21న చెన్నైలో భారీ రిసెప్షన్ నిర్వహించనున్నారు. కావ్య మారన్, అనిరుధ్ వివాహ వేడుక కోసం చెన్నై ఎయిర్ పోర్టు ప్రముఖుల రాకతో సందడిగా మారింది. రజినీకాంత్ తన కుమార్తె ఐశ్వర్యతో కలిసి గ్రీస్‌కు బయలుదేరారు. మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ కూడా గ్రీస్ ప్రయాణమైనట్లు వీడియోలు బయటకు వచ్చాయి. వీరు దుబాయ్ మీదుగా గ్రీస్ చేరుకోనున్నట్లు సమాచారం. నవంబర్ 10, 11 తేదీల్లో జరిగే వేడుకల అనంతరం నవంబర్ 13న చెన్నైకి తిరిగి వస్తారని కథనాలు పేర్కొంటున్నాయి.

నవంబర్ 10, 11 తేదీల్లో వివాహ వేడుకలు

గ్రీస్‌లో జరిగే వివాహ వేడుకలను అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించనున్నట్లు సమాచారం. అతిథుల విమాన ప్రయాణాలు, వసతి, ఇతర ఏర్పాట్లను మారన్ కుటుంబమే పర్యవేక్షిస్తున్నారు. ఈ వేడుకలు గ్రీస్‌లోని ఏ ప్రాంతంలో జరుగుతాయనే విషయంలోనూ రకరకాల ప్రచారాలు వచ్చాయి.ఐపీఎల్‌లో కావ్య ఎమోషన్స్‌పై మీమ్స్ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడుతున్నప్పుడు కావ్య మారన్ స్పందించే తీరు అభిమానులకు బాగా పరిచయం. జట్టు గెలిస్తే ఆనందం, ఓడితే నిరాశ.. ఆమె ముఖంలో కనిపించే భావాలు సోషల్ మీడియాలో మీమ్స్‌గా మారుతుంటాయి. అయితే వాటిని తాను సరదాగా తీసుకుంటానని గతంలో ఓ ఇంటర్వ్యూలో కావ్య చెప్పింది. మ్యాచ్ సమయంలో తన స్పందనలు సహజమైనవేనని వివరించింది. ఆఫీసుల్లో షేర్ల ధరలు పెరిగినా, తగ్గినా ఉద్యోగులు ఎలా స్పందిస్తారో.. స్టేడియంలో అభిమానులు కూడా అలాగే భావోద్వేగాలకు లోనవుతారని తెలిపింది. సన్‌రైజర్స్ జట్టు విషయంలో తన మనసంతా అక్కడే ఉంటుందని, విజయాలు, ఓటములు తనపై ప్రభావం చూపుతాయని చెప్పింది.

నవంబర్ 21న చెన్నైలో గ్రాండ్ రిసెప్షన్

గ్రీస్‌లో వివాహ వేడుకల తర్వాత నవంబర్ 21న చెన్నైలో భారీ రిసెప్షన్ నిర్వహించనున్నారు. కావ్య తల్లిదండ్రులు, సన్ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్, కావేరి మారన్ ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని స్వయంగా ఆహ్వానించారు. ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం అక్టోబర్‌లో అధికారికంగా వెల్లడించింది. బంధుత్వం ఉండటంతో ఈ వేడుకకు సినీ రంగంలోనూ ప్రాధాన్యం ఏర్పడింది.

# ధంతేరస్‌కు ముందు పీడిపోయిన బంగారం, వెండి ధరలు..



ధంతేరస్‌కు, దీపావళి పండుగలకు ముందు పసిడి ప్రియులకు ఊరట లభించింది. రికార్డ్ స్థాయిల నుంచి బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. పండుగ వేళ ఆభరణాలు లేదా పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఇది మంచి అవకాశమా లేక ధరలు మరింత తగ్గే వరకు వేచి చూడాలా అనే దానిపై మార్కెట్ నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.ధరల్లో భారీ పతనం:మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో బంగారం ధరలు ఒక్కసారిగా క్షీణించి, రూ.1.40 లక్షల దిగువకు పడిపోయాయి. అలాగే వెండి ధరలు కూడా భారీగా పడిపోయి కిలోకి సుమారు రూ.1.80 లక్షల దిగువకు చేరాయి. జనవరి నెలలో నమోదైన గరిష్ట రికార్డులతో పోలిస్తే వెండి మరియు బంగారం ధరలు గణనీయంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న పరిణామాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల అంచనాలు ఈ ధరల తగ్గుదలకు ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు.

ఇప్పుడు కొనాలా? వేచి చూడాలా?కొనుగోలుదారులకు అనుకూలం: ధంతేరస్ సందర్భంగా బంగారం లేదా వెండి కొనుగోలు చేయాలని భావించే వారికి ప్రస్తుత ధరల తగ్గుదల మంచి ఊరటని ఇస్తుంది. రికార్డ్ గరిష్ట ధరలతో పోలిస్తే ఇప్పుడు రేట్లు తక్కువగా ఉండటంతో వినియోగదారులు ముందుకు వస్తున్నారు.మార్కెట్ నిపుణుల సలహా: నిపుణుల అభిప్రాయం ప్రకారం, పండుగ రోజు ఒక్కరోజే మొత్తం కొనుగోలు చేయకుండా, అవసరాన్ని బట్టి విడతలవారీగా కొనుగోలు చేయడం శ్రేయస్కరం. ఇది మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి రక్షణ కల్పిస్తుంది. దీపావళి, ధంతేరస్ వేళ బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ ధరల సవరణ ఒక మంచి కొనుగోలు అవకాశాన్ని అందిస్తోందని అక్టోబర్‌లో వెండి ఫ్యూచర్లు సుమారు 20 శాతం, బంగారం ఫ్యూచర్లు దాదాపు 7 శాతం పడిపోయిన తీవ్రమైన దిద్దుబాటు తర్వాత ఈ పతనం చోటుచేసుకుంది. వినియోగదారులు లోహం స్వచ్ఛతను కూడా తనిఖీ చేయాలి. ఆభరణాల కోసం సాధారణంగా 22-క్యారెట్ల బంగారాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, డిజైన్ల కోసం 18-క్యారెట్ల బంగారం ప్రజాదరణ పొందుతోంది. కొనుగోలు చేసే ముందు, దీ×ూ హాల్‌మార్క్ స్వచ్ఛత మార్కింగ్, ఆరు అంకెల హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (ఎఖ×ణ) కోడ్‌ను తనిఖీ చేయండి. దీ×ూ కేర్ యాప్ ద్వారా ఎఖ×ణని ధృవీకరించుకోవచ్చు.చెప్పవచ్చు.అక్టోబర్‌లో వెండి ఫ్యూచర్లు సుమారు 20 శాతం, బంగారం ఫ్యూచర్లు దాదాపు 7 శాతం పడిపోయిన తీవ్రమైన దిద్దుబాటు తర్వాత ఈ పతనం చోటుచేసుకుంది. వినియోగదారులు లోహం స్వచ్ఛతను కూడా తనిఖీ చేయాలి. ఉపయోగిస్తున్నప్పటికీ, డిజైన్ల కోసం 18-క్యారెట్ల బంగారం ప్రజాదరణ పొందుతోంది. కొనుగోలు చేసే ముందు, దీ×ూ హాల్‌మార్క్, స్వచ్ఛత మార్కింగ్, ఆరు అంకెల హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (ఎఖ×ణ) కోడ్‌ను తనిఖీ చేయండి. దీ×ూ కేర్ యాప్ ద్వారా ఎఖ×ణని ధృవీకరించుకోవచ్చు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# బిగ్ బాస్ వల్ల నాకు ఏం ఉపయోగం లేదు



సినిమా అవకాశాల కోసం ఎన్నో ప్రయత్నాలు.. వ్యక్తిగత జీవితంలో ఒడిదొడుకులు.. ప్రేమలో ఎదురైన చేదు అనుభవాలు.. బిగ్ బాస్ తర్వాత కెరీర్‌లో వచ్చిన మార్పులు.. ఇలా నటి ఇనయా సుల్తానా ఓ ఇంటర్వ్యూలో తన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సినీ పరిశ్రమలో అవకాశాల కోసం తాను పడిన కష్టాలను వివరిస్తూనే, తన బ్రేకప్‌కు గల కారణాలను కూడా బయటపెట్టారు. అంతేకాదు, బిగ్ బాస్ షో తర్వాత తన పారితోషికం తగ్గిపోయిందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకీ ఇనయా సుల్తానా ఏయే విషయాలను పంచుకున్నారంటే.. సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు సంపాదించడం అంత సులభం కాదని ఇనయా సుల్తానా తెలిపారు. అవకాశాల కోసం పలువురిని స్వయంగా కలవాల్సి వచ్చిందని, కొన్నిసార్లు చిన్న చిన్న పాత్రలు చేయడానికి కూడా సిద్ధపడ్డానని గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీలో మనుషులను హ్యాండిల్ చేయగల సామర్థ్యం తనకు ఉందని, మీడియా కూడా తనకు ఎంతో కొంత అండగా నిలిచిందని చెప్పారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ గత ప్రేమ వ్యవహారంపై ఇనయా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు వస్తున్న పేరు, ఫేమ్, సినిమా అవకాశాలను మాజీ ప్రియుడు తట్టుకోలేకపోయేవాడని తెలిపారు. అతడి అసూయే తమ బ్రేకప్‌కు ప్రధాన కారణమని వెల్లడించారు.తన సోషల్ మీడియా ప్రొఫైల్‌లో గతంలో మాదిరిగా ఫొటోషూట్ చిత్రాలు కనిపించవని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న సినిమా ప్రాజెక్టుల గురించి కూడా బయటకు చెప్పడం లేదని ఇనయా వెల్లడించారు. ప్రాజెక్టుల వివరాలు ముందుగానే పంచుకుంటే దిష్టి తగులుతుందనే భయం ఉందని, అందుకే సినిమాల విషయాలను గోప్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు.తదుపరి ప్రాజెక్టుల వివరాలను వెల్లడిస్తాననే సంకేతాలిచ్చారు.

# మా నాన్న ఇద్దరు భార్యలను బాగా చూసుకున్నారు.



సినీ రంగంలో నటిగా కెరీర్ ప్రారంభించిన వనిత, ఆ తర్వాత తెర వెనుక వైపు అడుగులు వేశారు. ప్రముఖ దర్శకుడు పి. వాసు గారి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరి దాదాపు పది సినిమాలకు పనిచేశారు. ఆ అనుభవమే తనకు ఒక పెద్ద ఫిల్మ్ స్కూల్ లాగా ఉపయోగపడిందని, అక్కడ దర్శకత్వం, నటన, వివిధ సాంకేతిక విషయాలపై పూర్తి అవగాహన పెంచుకున్నానని తెలిపారు. తర్వాత ఆమె కార్పొరేట్ రంగానికి మారి మీడియా మార్కెటింగ్, బ్రాండింగ్, పీఆర్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో సత్తా చాటారు. ఇండియాలోనే నంబర్ వన్ సీజీ అండ్ డీఐ కంపెనీ అయిన 'ప్రైమ్ ఫోకస్'లో సౌత్ ఇండియా మార్కెటింగ్ హెడ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు డీఐ (డిజిటల్ ఇంటర్మీడియట్) టెక్నాలజీని పరిచయం చేయడంలో ఆమె అత్యంత కీలక పాత్ర పోషించారు.తన బాల్యం గురించి మాట్లాడుతూ... తండ్రి విజయకుమార్ తన ఇద్దరు భార్యలను సమానంగా గౌరవించారని, ఎటువంటి కలహాలు లేకుండా ఒకే ఇంట్లో ఉత్తమ స్నేహితుల్లా, అక్కాచెల్లెళ్లలా జీవించారని చెప్పారు. "నేను అరుణ్ వాళ్ళ అమ్మను 'పెద్దమ్మ' అని, నా సొంత తల్లిని 'అమ్మ' అని పిలిచేదాన్ని. మా కుటుంబంలో ఎంతో సంతోషకరమైన వాతావరణం ఉండేది" అని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో సోషల్ మీడియా లేకపోవడం, కుటుంబంలో స్పష్టమైన అనుబంధాలు ఉండటం వల్ల తమకు బయటి నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదన్నారు. చిన్నతనంలో ఎలాంటి సమస్యలు లేనప్పటికీ, పెద్దయ్యాక వివాహాలు, సంబంధాల విషయంలో ఊహించని మలుపులు ఎదురయ్యాయని వనిత వివరించారు.18-19 ఏళ్ల పిన్న వయసులోనే వివాహం జరగడం, వెంటనే తల్లి కావడం, ఆ సమయంలో కుటుంబ మద్దతు లేకపోవడంతో తీవ్ర కష్టాలను అనుభవించాల్సి వచ్చిందన్నారు. తమ కుటుంబం చాలా ఆర్థడాక్స్ కావడం, తల్లి కఠినంగా ఉండటంతో స్వేచ్ఛను కోరుకున్నానని తెలిపారు. 80ల కాలంలో తల్లిదండ్రులు పిల్లలతో అంత ఓపెన్‌గా మాట్లాడేవారు కాదని, అందుకే తాను ఇప్పుడు ఒక తల్లిగా తన పిల్లలతో స్నేహితురాలిగా ఉంటూ ప్రతీ విషయాన్ని పంచుకుంటున్నానని చెప్పారు. జీవితంలో సర్దుబాట్లు, రాజీలు అవసరమే, కానీ టాక్సిక్ సంబంధాలలో బంధీగా ఉండకూడదు" అనే విషయాన్ని స్పష్టం చేస్తూ, అప్పట్లో ఈ తరహా అవగాహన లేకపోవడం వల్లే చాలా మంది మహిళలలాగే తాను కూడా నష్టపోయానని తెలిపారు.

# ఈ వారం థియేటర్లలో 10 కొత్త సినిమాలు



దీపావళి కానుకగా రిలీజైన రామాయణ, సీన్ సినిమాలు సూపర్ హిట్ టాక్ తో రన్ అవుతున్నాయి. అయితే ఈ వారం కూడా భారీగా సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఇట్లు అర్జున, గోట్(+.ా.ూ.ం), భోగి, మాయ లేడీ, డార్క్ చాక్లెట్, దొంగ నా కొడుకు, చంద్రయాన్, జింగో పెన్, అ, టాల్కమ్ పౌడర్.. ఇలా దాదాపు 10 కు పైగా సినిమాలు వెండితెరపై సందడి చేయనున్నాయి. మరోవైపు ఓటీటీలోనూ పెద్ద ఎత్తున సినిమాలు స్ట్రీమింగ్ కు రాబోతున్నాయి. దసరాకు థియేటర్లలో రిలీజైన సినిమాలన్నీ ఈ వారంలోనే ఓటీటీలోకి వచ్చే అవకాశముంది. జైలర్ 2, రణబాలి స్ట్రీమింగ్ డేట్స్ సినిమాల స్ట్రీమింగ్ డేట్స్ ఖరారు కాగా క్రేజీ కల్యాణం కూడా ఈ వీకెండ్ లోనే స్ట్రీమింగ్ కు వచ్చే ఛాన్స్ ఉంది. వీటితో పాటు దాయిరా, వైబ్, పరివారిక్ మనురంజన్ లాంటి డబ్బింగ్ చిత్రాలు.. పుష్పక విమానం అనే తెలుగు సిరీస్ ఉన్నంతలో చూడాలనే ఆసక్తి కలిగిస్తున్నాయి. మరి ఈ వారంలో ఏయే సినిమా ఏయే ఓటీటీలో వస్తుందో తెలుసుకుందాం రండి.నెట్‌ఫ్లిక్స్‌ద గుడ్ లాయర్ (ఫ్రెంచ్ సినిమా) -- నవంబర్ 09ద బాడీ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) -- నవంబర్ 11నెవర్ సరండర్ (ఇండోనేసియన్ సినిమా) -- నవంబర్ 12మిరాకిల్స్ ఆఫ్ ఈఆర్ (కొరియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 12దాయిరా (హిందీ మూవీ) -- నవంబర్ 13రణబాలి (తెలుగు సినిమా) -- నవంబర్ 13హార్ట్ ల్యాండ్ (కెనడియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 13కంక్ ఆన్ సినిమా (ఇంగ్లిష్ మాక్యుమెంటరీ) -- నవంబర్ 15అమెజాన్ ప్రైమ్ వీడియోజైలర్ 2 (తెలుగు డబ్బింగ్ సినిమా) -- నవంబర్ 12వైబ్ (హిందీ చిత్రం) -- నవంబర్ 13జియో హాట్‌స్టార్పుష్పకవిమానం (తెలుగు వెబ్ సిరీస్) -- నవంబర్ 12స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్: ఆఫ్టర్ డార్క్ (హిందీ వెబ్ సిరీస్) -- నవంబర్ 13జీ5బ్లైండ్ గేమ్ (హిందీ సినిమా) -- నవంబర్ 11
బాంద్రా (తెలుగు డబ్బింగ్ మూవీ) -- నవంబర్ 13అఫ్రాతఫ్రీ (మరాఠీ చిత్రం) -- నవంబర్ 13మిర్గయ 1.5 (బెంగాలీ ) -- నవంబర్ 13

# ఆ హీరో మార్కెటింగ్ ప్లాన్ అదిరిపోతుంది




ప్రస్తుత చిత్ర పరిశ్రమలోని ఆర్థిక, క్రియేటివ్ సవాళ్లపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన విశ్లేషణను ఓ ఇంటర్వ్యూలో వివరించారు. పెద్ద హీరోలు అధిక పారితోషికం తీసుకుంటూ, భారీ బడ్జెట్ చిత్రాలలోనే నటించాలనే ఒత్తిడిని ఎదుం్కొంటు న్నారని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులు వారి నుంచి అధిక అంచనాలను పెట్టుకోవడం దీనికి కారణం అన్నారు. ఉదాహరణకు, మన ఇండస్ట్రీ పెద్ద హీరోలు 127 అవర్స్ వంటి ప్రయోగాత్మక చిత్రం చేస్తే ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారా.? అన్నది ప్రశ్నార్థకం. స్టార్‌డమ్ అంటే కేవలం నటుడి స్క్రీన్ ప్రజెన్స్ అని, కథ కంటే కాస్టింగ్ ఫ్యాక్టర్ ముఖ్యమని ఆర్జీవీ పేర్కొన్నారు.బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ అనుసరించిన వినూత్న మార్కెటింగ్ వ్యూహాన్ని వర్మ ప్రస్తావించారు. ఆమీర్ గజిని వంటి పెద్ద హిట్ తర్వాత, తారే జమీన్ పర్ వంటి చిన్న, ఆర్ట్-హౌస్ సినిమాను తక్కువ బడ్జెట్‌తో నిర్మించి, దానిని గజిని అమ్మిన ధరలో 10వ వంతుకే అమ్మేశారు. ఈ లాజిక్ ప్రకారం, తక్కువ ధరలో అమ్మి, తక్కువ వసూళ్లు వచ్చినా సినిమా విజయం సాధించినట్లు అవుతుంది, దానివల్ల పెట్టుబడిపై రాబడి పెరుగుతుంది. ఇది భారతీయ సినీ పరిశ్రమలో చాలా మంది అనుసరించని లాజిక్ అని ఆర్జీవీ అన్నారు. భారీ బడ్జెట్ కారణంగా రాధే శ్యామ్ వంటి చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదని, బాహుబలి మాత్రం నటులు హిందీ ప్రేక్షకులకు తెలియకపోయినా, భారీ విజువల్స్ కారణంగా విజయం సాధించిందని ఆయన తెలిపారు. ఆర్జీవీ తన సొంత చిత్రాలైన శివ, సత్యలను ఉదాహరణగా చూపుతూ, తనకు ఆనందం కలిగించిన కథలనే తక్కువ బడ్జెట్‌తో, వాస్తవిక లొకేషన్లలో, పక్కా ప్లాన్ తో తీశానని వివరించారు.సినిమాకు ఏం అవసరమో దానికే ఖర్చు చేశానని, డబ్బు ఆదా చేయాలనే ఉద్దేశ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమలో చాలా మందికి ఆడియన్స్ టేస్ట్ గురించి తక్కువ అవగాహన ఉంటుందని, ఒక సినిమా ఎందుకు హిట్ అవుతుందో లేదా ఫ్లాప్ అవుతుందో అర్థం చేసుకోలేరని ఆర్జీవీ అన్నారు. అలాగే చిల్డ్రన్ ఆఫ్ హెవెన్ అనే ఇరానియన్ చిత్రాన్ని ఇండియాలో తార రం పం పేరుతో రీమేక్ చేసిన విధానాన్ని వివరిస్తూ, అసలు సినిమా వెనుక ఉన్న ఉద్దేశ్యం ("పిల్లల కోసం సినిమా తీయడం") మారిపోయి, వ్యాపార లాభాల కోసం ప్రయత్నించినప్పుడు ఎలాంటి నష్టాలు సంభవిస్తాయో ఆర్జీవీ ఉదహరించారు. హానెస్టీ అలాగే మెయిన్ పాయింట్ నుంచి డైవర్ట్ అవ్వడం వల్ల చిత్రనిర్మాతలకు నష్టం వాటిల్లుతుందని ఆయన చెప్పారు. విభిన్న చిత్రాలు విజయం సాధిస్తుండటాన్ని బట్టి, ప్రేక్షకులు ఏదైనా చూస్తారని స్పష్టమవుతోందని, కాబట్టి చిత్రనిర్మాతలు తమ సొంత నమ్మకాన్ని అనుసరించడమే సరైన మార్గమని ఆర్జీవీ అన్నారు.

# పరస్పర అంగీకారంతో విడిపోతున్నాం..' పవన్ కల్యాణ్ -- అనా కొణిదెల విడాకుల ప్రకటన



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటుడు పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పవన్ కల్యాణ్, ఆయన భార్య అనా కొణిదెల (అనా లెజ్నెవా) తమ వైవాహిక బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించారు. దాదాపు 13 ఏళ్ల పాటు కొనసాగిన తమ వివాహ బంధం నుంచి విడిపోవాలని పరస్పర అవగాహన, గౌరవంతో నిర్ణయం తీసుకున్నట్లు ఇద్దరూ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సోమవారం (నవంబర్ 9) రాత్రి ఈ ప్రకటన వెలువడటంతో సినీ, రాజకీయ వర్గాల్లో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది.పవన్ కల్యాణ్, అనాకొణిదెల తమ శ్రేయోభిలాషులు, సన్నిహితులను ఉద్దేశించి సంయుక్త ప్రకటన విడుదల చేశారు. జీవితంలో ఎంతో ముఖ్యమైన కాలాన్ని కలిసి గడిపామని, ఇప్పుడు పరస్పర అవగాహన, గౌరవంతో విడిపోవాలని నిర్ణయించుకున్నామని అందులో పేర్కొన్నారు. వైవాహిక బంధం ముగిసినప్పటికీ మంచి స్నేహితులుగా కొనసాగుతామని స్పష్టం చేశారు. తమ పిల్లలకు అంకితమైన తల్లిదండ్రులుగా బాధ్యతలను నిర్వర్తిస్తామని తెలిపారు. పిల్లల సంతోషం, సంక్షేమమే తమ ఇద్దరి ఉమ్మడి ప్రాధాన్యతగా ఉంటుందని వెల్లడించారు. ఈ వ్యక్తిగత పరిణామం సమయంలో తమ గోప్యతను గౌరవించాలని అభిమానులు, శ్రేయోభిలాషులను కోరారు. తమ ప్రయాణంలో ఇన్నాళ్లూ అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.విడిపోవడానికి కారణమేంటి?పవన్ కల్యాణ్, అనా కొణిదెల విడిపోవడానికి గల కారణాలను సంయుక్త ప్రకటనలో వెల్లడించలేతమ ప్రయాణంలో ఇన్నాళ్లూ అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకదు. వ్యక్తిగత విషయాలపై ఎలాంటి వివరాలు కూడా అందులో ప్రస్తావించలేదు. అలాగే విడాకుల చట్టపరమైన ప్రక్రియ, పిల్లల సంరక్షణకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. అయితే ఈ నిర్ణయం పరస్పర అంగీకారంతో తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు కూడా సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మమిత బైజు అసలు పేరు ఏంటో తెలుసా.?



సినిమా ఇండస్ట్రీలో ఒక్క సినిమాతోనే ఓవర్‌నైట్ స్టార్‌డమ్ సంపాదించుకునే హీరోయిన్లు చాలా తక్కువ మంది ఉంటారు. అలాంటి వారిలో మలయాళ ముద్దుగుమ్మ మమిత బైజు ఒకరు. 'ప్రేమలు' సినిమాతో కుర్రకారుకు ఫేవరెట్‌గా మారిన ఈ బ్యూటీ.. ప్రస్తుతం దక్షిణాది చిత్ర పరిశ్రమలో వరుస అవకాశాలతో దూసుకుపోతోంది.తన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైన మమిత.. తాజాగా తన పేరు వెనుక ఉన్న ఆసక్తికరమైన కథను బయటపెట్టింది. అసలు తన పేరు మమిత కాదని, చిన్నప్పుడే జరిగిన ఓ పొరపాటు కారణంగా పేరు మారిపోయిందని వెల్లడించింది.సాధారణంగా పిల్లలకు పేరు పెట్టే విషయంలో తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తారు. తమకు నచ్చిన పేరును ఎంతో ఇష్టంగా ఎంపిక చేసుకుంటారు. కానీ కొన్నిసార్లు చిన్న చిన్న పొరపాట్లు కూడా జీవితాంతం గుర్తుండిపోయేలా చేస్తాయి. మమిత బైజు విషయంలోనూ సరిగ్గా ఇదే జరిగింది. ఆమెకు తల్లిదండ్రులు మొదట పెట్టాలనుకున్న పేరు నమిత. అయితే జనన ధ్రువీకరణ పత్రంలో జరిగిన ఓ చిన్న తప్పిదం కారణంగా ఆ పేరు కాస్తా మమితగా మారిపోయింది. ఈ విషయాన్ని మమిత ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది.సాధారణంగా పిల్లలకు పేరు పెట్టే విషయంలో తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తారు. తమకు నచ్చిన పేరును ఎంతో ఇష్టంగా ఎంపిక చేసుకుంటారు. కానీ కొన్నిసార్లు చిన్న చిన్న పొరపాట్లు కూడా జీవితాంతం గుర్తుండిపోయేలా చేస్తాయి. మమిత బైజు విషయంలోనూ సరిగ్గా ఇదే జరిగింది. ఆమెకు తల్లిదండ్రులు మొదట పెట్టాలనుకున్న పేరు నమిత. అయితే జనన ధ్రువీకరణ పత్రంలో జరిగిన ఓ చిన్న తప్పిదం కారణంగా ఆ పేరు కాస్తా మమితగా మారిపోయిందీని పాత్రలో తన సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా తెలుగు వెర్షన్ విడుదలైన తర్వాత ఇక్కడి ప్రేక్షకులకు కూడా బాగా దగ్గరైంది.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224